25-6-57

సంపుటము 11, సంచిక 158

Regd H. 45 Estd 1925

గోలకొండ పత్రిక

హైద్రాబాద్ మంగళవారం
25 - 6 - 1957

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ

4 పేజీలు
7 నయా పైసలు

100599

రాత్రి ఇచ్చినలంచం ఉదయానికి మాయం!

అనంతపురంలో ఒక పోలీసు అధికారిమీద అవినీతికి దర్యాప్తు

అనంతపురం, జూన్ 24: నిన్న ఇక్కడ ఒక పోలీసు ఉద్యోగిపై అవినీతి నిరూపణకు విఫల ప్రయత్నం గావించ బడింది. నారాయణప్ప అనే గ్రామీణుడు ఒక పోలీసు ఉద్యోగి తన ఇల్లు సోదా తప్పుగా చేశాడని, తన్ను పోలీసు స్టేషన్‌లో నిర్బంధించాడని, రు. 200 ఇస్తే తన్ను విడుదల చేస్తానన్నాడని జిల్లా కలెక్టరుకు రిపోర్టు చేశాడు. దానిపై కలెక్టరు జిల్లా పోలీసులతో సంప్రతించి ఒక పన్నాగం పన్నాడు. ఈ చర్యలో సదరు పోలీసు ఉద్యోగికి అర్ధరాత్రి వేళ సంతకములుగల నోట్లు అందించాడు. తెల్లవారగానే ఆయుద్యోగిఇల్లు సోదా చేశారుగాని సంతకంగల నోట్లజాడ దొరకలేదు అయినా ఆ పోలీసు ఉద్యోగిపై ప్రభుత్వ పక్షమునుంచి దర్యాప్తు నడుస్తున్నది.

'నేటో'తో అమెరికా సంబంధాలు

తగ్గించబడే సూచన లేదట

వాషింగ్టన్, జూన్ 24

ఉత్తర అట్లాంటిక్ సంధి సంస్థ (నేటో)తో తన సంబంధాన్ని తగ్గించుకోవాలనే భావం అమెరికా ప్రభుత్వానికి లేదని అధికార అమెరికా వర్గాలు నేడిక్కడ సూచిస్తున్నవి.

అమెరికా సంబంధాలవలన ఆయుధాల సరఫరా మాత్రం పెరగవచ్చునని భావించబడు తున్నది. జపానులోని అమెరికా సైన్యం తగ్గించబడవచ్చుననీ, పశ్చిమ జర్మనీలోని సైన్యం మాత్రం కొంత తగ్గవచ్చునని తెలుస్తున్నది.

రాష్ట్ర ప్రాజెక్టుల అవసరాల పరిశీలనకు కేంద్ర ఉపమంత్రి రాక

నెలకొకసారి మంత్రులు, పి. సి. సి. ల అధ్యక్షుల సమావేశం

బొంబాయిలో కొత్తపద్ధతి ప్రారంభం

నాగపూర్, జూన్ 24

ఇక్కడినుంచి బొంబాయి రాష్ట్ర సమస్యల చర్చించుటకు కనీసం నెలకొకసారి రాష్ట్ర మంత్రులు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు సహకార సమావేశము ఏర్పాటు చేసికొన్నారు.

ఇట్టి సమావేశములలో మొదటిది జూన్ 26 బుధవారము ముఖ్యమంత్రి వై. బి. చవన్ కన్వీనరుగా జరుగనున్నది.

శ్రీ ఎం. డి. తుంపల్లివార్ నాగపూర్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈ సమావేశములో పాల్గొనుటకు రేపు బొంబాయికి బయలుదేరుతున్నారు.

ప్రజలతో సన్నిహిత సంబంధమును ధృవీకరించుటకు కాంగ్రెసు యొక్క సంస్థా పక్షమును, పరిపాలన పక్షమును సరియైన సహచర్యకు తెచ్చుటకు ఎ. ఐ. సి. సి. తగు చర్యలు తీసుకోవలసినదిగా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను, పి. సి. సి. అధ్యక్షులను కోరినట్లు తెలుస్తున్నది.

తొలి సమావేశంలో పి. సి. సి. అధ్యక్షులు, మంత్రులు తమ నియోజక వర్గములకు చెందిన ప్రత్యేక సమస్యలను ముఖ్యముగా రాష్ట్ర పునర్నిర్మాణమువల్ల తలెత్తిన విశేషములను సమీక్షించు కుంటారు. బొంబాయి శాసనసభకూడా సమావేశమౌతున్నందున యీ చర్చా సమావేశములకు మిక్కిలి ప్రాముఖ్యత ఏర్పడగలదు.

తొలి సమావేశముతో శ్రీ ఎం. డి. తుంపల్లివార్ ఉపాధ్యాయుల విషయమును నాగపూర్ కార్పొరేషన్ చట్టమునకు ప్రతిపాదింపబడిన సవరణల విషయమును ప్రస్తావించగలరని తలచబడుతున్నది.

నెలరోజులైనా ఫ్లూ తగ్గుతున్నట్లు లేదు

దిన దినం కొత్త కేసులు; జిల్లాలకు కూడా వ్యాధి వ్యాపిస్తున్నట్లు వార్తలు

హైద్రాబాద్, జూన్ 24

జంట నగరాల్లో ఇన్‌ఫ్లూయెంజా వ్యాధి మొదలై నేటికి నెల రోజులు అయింది; వ్యాధి మూల మూలలకూ వ్యాపిస్తున్నదే గాని తగ్గుముఖం పట్టిన సూచనలు కనిపించడంలేదు. వ్యాధి నిరోధ చర్యగా, నేడు తెరువబడ వలసి ఉన్న పాఠశాలలు జులై 8వ తారీఖువరకు తిరిగి మూసివేశారు. ఈవేళ కొత్తగా 105 కేసులు ఆసుపత్రిలో చేర్చబడ్డాయి.

ఉభయ నగరాల్లోనూ ఇన్‌ఫ్లూయెంజా బాధితులకు చికిత్స చేయడానికేర్పాటైన 5 ఆసుపత్రుల్లోనూ యిప్పటికి చేర్చబడినవారి సంఖ్య అధికారిత్యా దాదాపు 1400కు పెరిగింది.

ఇలాకాక వివిధ ఆసుపత్రుల్లో బెడ్ పేషెంట్లుగా ఇన్‌ఫ్లూయెంజా చికిత్స పొందుతున్నవారు 225 మంది ఉన్నారు. టి. బి. సంచార వైద్య యూనిట్ ద్వారా మరో 228 మంది చికిత్స పొందుతున్నారు. ఇక ప్రయివేటు వైద్యుల వద్ద చికిత్స చెందుతున్న వారి సంఖ్య లభ్యం కావడం లేదు. తమవద్ద 51 మంది ఇన్‌ఫ్లూయెంజా పీడితులు మందులు తీసుకొంటున్నట్లు కొందరు ప్రయివేటు డాక్టర్లు తెలియ జరిచారు.

ప్రతి ఇంటా ఒకటో రెండు మంచాలు ఉంటునే ఉన్నాయి. ఫ్లూవ్యాధి ప్రమాదకారిగా జంట నగరాల్లో పరిణమించ లేదన్న ధైర్యం ఒకవంక ఉన్నప్పటికీ ఇంటింటా జ్వరపీడితులు హెచ్చు కావడంవల్ల, సీజన్ మారినందుపర్చడే ఆరోగ్య పరిస్థితుల అస్తవ్యస్థతివల్ల జంట నగరాల్లో ఒక రకమైన భయ సందేహాలు వ్యాపిస్తున్నాయి.

అనధికార వర్గాల అంచనాల ప్రకారం ఉభయ నగరాల్లో ఫ్లూ అని అనుమానించడానికి వీలైన లక్షణాలున్న జ్వర పీడితుల సంఖ్య 5 వేల వరకూ పెరిగిందని తెలుస్తున్నది.

మేడ్చెల్‌లో ఫ్లూ వ్యాప్తి

మేడ్చెల్ ఆసుపత్రిలో దాదాపు 80 మంది ఫ్లూ పీడితులకు చికిత్స జరుగుతున్నది. నర్సర్ రైళ్లలోను బొలారంమీదుగా బస్సుల్లోనూ ప్రతిరోజూ జంట నగరాలనుండి వస్తుండే యాతాయాత ప్రయాణీకులవల్ల యీ వ్యాధి వ్యాపిస్తున్నదంటున్నారు.

ఇక్కడి అధికారులకు ఉత్తర్వులు అందలేదనే కారణాన పాఠశాలలు పని చేస్తూనే ఉన్నాయి. హాజరవుతున్న విద్యార్థుల సంఖ్య కొద్దిగానే ఉంటున్నా వ్యాధి వ్యాప్తికి యీ విద్యా సంస్థలు అవకాశమిస్తున్నాయి. స్థానిక మెడికల్ ఆఫీసర్ విద్యా సంస్థల మూసివేతకు ఉత్తర్వు లివ్వవలసిందిగా జిల్లా విద్యాధికారులకు హెచ్చరించినట్లు తెలుస్తున్నది.

కరీంనగరులో

కరీంనగర్‌లో ఫ్లూ వ్యాధి నాల్గు రోజులనుండి పలువురికి సోకుతున్నట్లు తెలియవచ్చింది. ఈ శీత జ్వర రోగులకు ప్రత్యేక వార్డు సౌకర్యములు లేవు. ప్రభుత్వాసుపత్రిలో అందరికీ ఒకే చోట చికిత్స చేస్తున్నారు. ఆసుపత్రిలో సరైన ఏర్పాట్లు జరుగుటలేదని తెలుస్తున్నది.

విజయవాడలో

విజయవాడలో శీత జ్వరం చాలా ఉధృతంగా ఉందని తెలుస్తున్నది. మొత్తం పట్టణంలో దాదాపు 15 వేల మంది వరకూ యీ వ్యాధి సోకినవారున్నారట. ఆరోగ్యాధికారులెంత జాగ్రత్తా చర్యలు తీసుకున్నప్పటికీ కృష్ణా పుష్కర యాత్రికులవల్ల, అసలే యాతాయాత ప్రయాణీకులనమ్మర్దము విజయవాడలో అధికంగా ఉంటున్నందువల్ల ఫ్లూ వ్యాధివ్యాప్తి ఎంతమాత్రం నిరోధింపజాలనిదిగా ఉన్నది. రైళ్ళ ప్రయాణాల్లో రద్దీవల్ల బందరు, గుడివాడ, గుంటూరు, తెనాలి, ఏలూరు మున్నగు చుట్టుపట్ల పట్టణాలకు దగ్గరి గ్రామాలకు ఫ్లూ వ్యాప్తిస్తున్నదనీ అధిక జనాభా సాంద్రత గల యీ పట్టణాలన్నింటా శీతజ్వర పీడితుల సంఖ్య వేలలోనే ఉన్నదనీ వార్తలు చేరుతున్నాయి.

కడపలో ఇరువురు మృతి

కడపలో ఫ్లూవల్ల 8 సంవత్సరాల వయస్సున్న ఒక బాలుడు, బాలిక చనిపోయారని అధికారులు తెలుపుతున్నారు, వెయ్యిమంది వరకూ యీ రోగం సోకిన వారున్నారట. జిల్లా కలెక్టరు జిల్లా అంతటా యీ నెలాఖరు వరకు విద్యాసంస్థలు మూసివేస్తూ మ్యాటినీ ప్రదర్శనలను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

మీడియం సైజు ఇరిగేషన్ పథకాలకు ప్రాముఖ్యం

పనిప్రగతినిబట్టి అన్ని వస్తువుల సప్లయికి కేంద్రం పూనిక

హైద్రాబాద్, జూన్ 24

అభివృద్ధి ప్రణాళిక క్రింద చేపట్టబడి పనిసాగుతున్న ప్రాజెక్టులకూ, పని పూర్తికావస్తున్న ప్రాజెక్టులకూ ఎంతకష్టంగా ఉన్నా అవసరమైన విదేశీ మారకాన్ని లభింపజేయడంలో ప్రాధాన్యం లభించగలదని కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖల డిప్యూటీ మంత్రి శ్రీ జైసుఖ్ లాల్ హాథీ యిక్కడ ప్రకటించారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో ఏయే ప్రాజెక్టులకు ప్రాధాన్యం లభించాలో ఆయా ప్రాజెక్టులకు ఎంతెంత ఉక్కు, సిమెంటు, విదేశీ మారకం అవసరమో తెలుసుకుపోవడానికే తాను వచ్చానని కూడా శ్రీ జైసుఖ్ లాల్ తెలిపారు.

సులభంగా విదేశీమారకం లభించే పరిస్థితి లేనందున అనేక స్కీముల ప్రగతి కుంటువడుతున్నదంటూ ఆయన ప్రణాళికప్రకారం ఎంత కష్టమైనప్పటికీ ఇరిగేషన్ ప్రాజెక్టులకుమాత్రం సర్వ సౌకర్యాలూ లభింపజేయబడగలవని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఆయా ప్రాజెక్టులలో సాగుతున్నపని తనశక్తిచేసి కనిపిస్తున్న ప్రగతినిబట్టి ఎంత ధనం కేటాయించడం అవసరమో అరతకు కృషి చేయాలని తాను తలపోస్తున్నట్లు శ్రీ హాథీ తెలిపారు. 1957-58 లో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకోసం 5.5 కోట్లు కేటాయింపబడ్డాయి. ప్రాజెక్టు కంట్రోలుబోర్డువారుమరో 2.5 కోట్లు కావాలన్నారు. ఇప్పుడు ప్రాజెక్టు స్థలానికివెళ్ళి పని ప్రగతిని చూసి వస్తాను. దానిపై కేంద్రం బోర్డు కోరికను ఆలోచిస్తుంది అని ఆయన పేర్కొన్నారు.

పూర్తికావస్తున్న ప్రాజెక్టులక్రింద సాధ్యమైనంత అధిక భూమిని సాగుకు తేవలసిన అవసరాన్ని శ్రీ జైసుఖ్ లాల్ హాథీ వక్కాణించారు.

ఇనుము, ఉక్కు, సిమెంటుకొరత వల్ల పని దెబ్బతినే ప్రాజెక్టులు ఏవేవో జాబితా యివ్వాలసిందిగా శ్రీ హాథీ నేడు రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగారు. వీటిని పూర్తిచేసేందుకు అవసరమైన వాటిని సప్లయిచేయడానికి ప్రభుత్వం పూనుకుంటుంది. ఈసందర్భంలో పని కొంత మందగించిన కడంప్రాజెక్టు, మూసీ ప్రాజెక్టు, కృష్ణాబరాజ్‌లు రాష్ట్ర ప్రభుత్వంచే పేర్కొనబడ్డాయని తెలుస్తున్నది.

తుంగభద్ర ఎగువ కాలువ పని త్వరలో చేపట్టేందుకు వీలుగా వచ్చే నెలలోగా దాని పరిశీలన పూర్తి చేయవలసిందిగా ప్లానింగు కమిషన్ సాంకేతిక కమిటీ ఆదేశించిందని కూడా ఆయన వెల్లడించారు. గోదావరి ప్రాజెక్టు రెండో విభాగం పరిశీలన త్వరలో చేపట్టబడగలదట కూడా. తత్పరిశీలన పూర్తయితే దాన్ని రెండో ప్రణాళికలోనే చేర్చడానికి ప్రయత్నాలు జరుగుతాయి, మూడో ప్రణాళికలో చేర్చడం నిస్సందేహం అనికూడా ఆయన అన్నారు.

భారీ ప్రాజెక్టులకన్న మీడియం సైజు ప్రాజెక్టులకే కేంద్రం ప్రాధాన్యం యివ్వదలుస్తున్నట్లు కూడా శ్రీ జైసుఖ్ లాల్ హాథీ ప్రకటించారు. ఎందుకంటే త్వరలో ఫలితాలు చేతికి వస్తాయి. ప్రస్తుత ప్రణాళికలో ఒక్కొక్కటి 50 కోట్ల విలువ ఉండే 7 భారీ ప్రణాళికలు చేర్చబడితే ఒక్కొక్క కోటి విలువచేసే 148 మీడియం ప్రాజెక్టులు చేర్చబడ్డాయని ఆయన తెలిపారు.

శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ఎన్నిక

చెల్లదనే పిటీషన్ విచారణకు శ్రీ ఉమాపతిరావు నియామకం

హైద్రాబాద్, జూన్ 24

ఖమ్మం నియోజక వర్గం నుండి రాష్ట్ర శాసన సభకు ఎన్నికైన శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ ఎన్నికను సవాలు చేస్తూ శ్రీ బుగ్గవేటికృష్ణయ్య పెటుకొన్న ఎన్నికల పిటీషన్ విచారణకు నగర సివిల్ కోర్టు రెండవ అదనపు చీఫ్ జడ్జి శ్రీ కె. ఉమాపతిరావు సభ్యుడుగా ఒక ఎన్నికల ట్రిబ్యునల్‌ను ఎన్నికల కమిషన్ నియమించినది.

ఆంధ్ర పేపర్ మిల్స్ కార్మికుల సమ్మె

రాజమండ్రి, జూన్ 24

ప్రభుత్వ నిర్వహణలోగల ఆంధ్ర పేపర్ మిల్స్‌లో పనిచేస్తున్న 600 మంది కార్మికులు నేటినుండి సమ్మె ప్రారంభించారు. కరువుభృతిని ఆరు రూపాయలు పెంచాలనీ 1955-56 సంవత్సరానికి బోనస్ ఇవ్వాలనీ, గృహ వసతి అలవెన్సు ఇవ్వాలనీ, వేతనాల పరిశీలన జరిపించాలనీ తాముకోరిన కోర్కెలను ప్రభుత్వమన్నించనందున పేపర్ మిల్స్ కార్మికులు సమ్మె మొదలుపెట్టారు.

భారత ప్రధానికి హేతు దృష్టి నేర్పాలట

కాశ్మీర్ సమస్యను గురించి లండన్‌లో సుహ్రావర్దీ వివరణ

లండన్, జూన్ 24

బుధవారంనాడు ప్రారంభం కానున్న కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో పాల్గొనుటకు నేడు లండన్ చేరుకున్న పాకిస్తాన్ ప్రధాని హెచ్. ఎస్. సుహ్రావర్దీ కాశ్మీర్ సమస్యపై ఈ సమావేశంలో ఏదో నిర్ణయం తీసుకోనున్నట్లు తాను ఊహించడం లేదన్నాడు.

ఈ సమస్యను పరిష్కరించడానికి కామన్వెల్తు ప్రధానుల సమావేశము సహాయ పడగలదని తాను అనుకొని ఉండే పక్షంలో సుహ్రావర్దీ భావమేమిటనే ప్రశ్నపై సుహ్రావర్దీ సమాధానమిస్తూ కామన్వెల్తు సభ్యులలో ఒకరు మిగిలిన వారిని ఉల్లంఘిస్తున్నాడు. కామన్వెల్తులోని అందరూ కలసి ప్రపంచాభిప్రాయానికి ఎలా ఎప్పుడు గౌరవమివ్వాలో ఆయనకు ప్రపంచ యూనిట్లు స్థాయిలో తెలియజెప్పేయెడల ఆయన (భారత ప్రధాని)కు సహేతుకత అంటే ఏమిటో తెలిసి వస్తుందనుకుంటాను అన్నాడు.

ఈ సమావేశము కాశ్మీర్ సమస్యను పరిష్కరించవను అని తాను తలస్తున్నట్లు చెప్పి సుహ్రావర్దీ ఇలా అన్నాడు: ఈ సమస్యను ప్రపంచాభిప్రాయానికి వదిలాము. న్యాయము ఏ పక్షమున ఉన్నదో ఎవ్వరికీ ఏ మాత్రం సందేహం అవసరంలేకుండా యీవరకే ప్రపంచాభిప్రాయంద్వారా ఘట్టిగా వెల్లడింపబడి ఉంది.

ఒక వేళ భారత ప్రధానితో ఈ సమావేశంలోనే సంభాషణ జరిగే యెడల మీ అభిప్రాయ మేమిటి అని పత్రికా ప్రతినిధులడిగిన ప్రశ్నకు జవాబిస్తూ సుహ్రావర్దీ నాతో సమాలోచనలకు భారత ప్రధాని నెహ్రూ ఇష్టపడగలరని నేను అనుకోటంలేదన్నాడు. కాశ్మీర్ సమస్య ఒక తీవ్ర సమస్య. ఇలాంటి సమాలోచనలు ఒక పరిష్కారానికి దారి తీస్తవి అని నేను భావించటం లేదని సుహ్రావర్దీ పేర్కొన్నాడు.

సూయజ్ కలతల సందర్భంలో కామన్వెల్తుకు ఏ అపాయమైనా ఉందని తాననుకోలేదని కూడా సుహ్రావర్దీ అన్నాడు. మరిన్నీ ఏ దేశమైనా స్వతంత్ర అభిప్రాయాన్ని కలిగి ఉండరాదని కామన్వెల్తు శాసించడం లేదు. పెద్ద సమస్యల విషయంలో ఒంటరుల దృక్పథం పట్ల గౌరవ భావం ఉండాలి అంతే అని ఆతడన్నాడు.

ఇవ అణు బాంబు ప్రేల్పు

హిరోషిమాను, ధ్వంసం చేసిన దానికన్న 'గొప్ప'దట

లాస్ వెగాస్, నెవడా, జూన్ 24

ఈ మధ్య ప్రారంభింపబడిన అణ్వస్త్ర పాటవ పరీక్షల్లో 5 వ బాంబు ప్రయోగం యీ ఉదయం ఇక్కడ జరిగింది. నాగసాకి, హిరోషిమాలమీద వేయబడిన 20 కిలోటన్నుల బాంబుకన్న యిది చాలా శక్తిమంతమైనదట.

ఈ అణ్వస్త్రము భూమిమీద ఎత్తు కూడా వేయబడి ప్రేలింది.

ప్రయోగం జరిగిన ప్రదేశానికి 4 వేల మీటర్ల దూరాన త్రవ్వబడిన గోతులనుండి దాదాపు 850 మంది సైనిక ప్రముఖులు శాస్త్రజ్ఞులు ఇతర ముఖ్యులూ యీ ప్రయోగాన్ని నేరుగా తిలకించారు. అమెరికా సైనికులు ధరించే దుస్తులవంటి దుస్తులు తొడుగబడిన 858 పందులు కూడా ప్రయోగ స్థలానికి సాధ్యమైనంత సమీపంలో వదలబడ్డాయి. తర్వాత యీ దుస్తులమీద పందులమీద ఉండే మృత్యు ధూళి ప్రభావాన్ని బట్టి అణ్వస్త్ర ప్రయోగంవల్ల సైనికులపై పడే ప్రభావాన్ని నిర్ధారిస్తారు. ప్రభావ పరిశీలన నిమిత్తం ఆహార ధాన్యాలుగల పెట్టెలుకూడా ప్రయోగ ప్రాంతంలో ఏర్పాటు చేశారు.

ధరల పెరుగుదలపై విచారణకు కమిటీ

శ్రీ అశోక మెహతా అధ్యక్షతన ఏర్పాటు: మూడు నెలల్లో సిఫారసు లందజేయాలని ఆదేశం

న్యూఢిల్లీ, జూన్ 24

కొనుగోలుదారు శ్రేయస్సునుకూడా దృష్టిలో ఉంచుకుంటూ ఉత్పత్తిదారు శ్రద్ధతో అధిక ధాన్యోత్పత్తికి పూనుకోడానికి వీలుగా ధరలస్థాయిని నిర్ధారిస్తూ సిఫారసులు కావించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రజా సోషలిస్టు నాయకుడు శ్రీ అశోక మెహతా అధ్యక్షతన ఒక ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేసింది.

మూడు మాసాల్లోగా యీ ఉన్నతాధికార సంఘం తన నివేదికను కేంద్రానికి సమర్పించాల్సిందిగా కోరబడింది.

శ్రీ అశోక మెహతా అధ్యక్షతన ఏర్పాటైన యీ కమిటీలో శ్రీ మెసలికంటి తిరుమలరావు, (ఎం.పి.) ఎస్. ఎఫ్. బి. తయాబ్జీ (ఎం.పి.) రాజా సురేంద్ర సింగ్ (పంజాబ్ ఎం.ఎల్.సి), వెంకటేశ నారాయణ తివారీ (యు.పి.), డా॥ బి.కె. మదన్ (భారత రిజర్వు బ్యాంకు ఆర్థిక సలహాదారు), డా॥ ఎస్. ఆర్. సేన్ (ఆహార వ్యవసాయశాఖ ఆర్థిక స్టాటస్టికల్ సలహాదారు) ఉన్నారు.

ఈ దిగువ అంశాలను యీ ఉన్నతాధికార సంఘం పరిశీలిస్తుంది:

ప్రస్తుత ఆహార పరిస్థితిని సమీక్షించి దాదాపు 1955 సంవత్సర మధ్యభాగంనుండి ధాన్యాల ధరలు పెరగడానికి కారణాల అన్వేషణ; మున్ముందు కొన్నేండ్లవరకు దేశంలో ఉండే ఆహార అవసరాలు లభించగల ఆహార ధాన్యాల అంచనాల తయ్యారీ.

ఈ అంచనాలు తయ్యారు చేసేప్పుడు కమిటీ దృష్టిలో ఉంచుకోవలసిన విషయాలు ఇవి:

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్వితీయ ప్రణాళిక క్రింద అధికాహార ఉత్పత్తికి గైకొన్న లేదా గైకొనే చర్యలు; మార్కెటులో అమ్మకానికి ఉండదగిన మిగులు ధాన్యాల డిమాండుపై అభివృద్ధి ఖర్చు పెరుగువలవల్ల, జనాభా అధిక్యం వల్ల, పట్టణాల విస్తరణవల్ల ఏర్పడే ప్రభావం; దేశావసరాలు లభించే విదేశీ మారకం దృష్ట్యా ఇతర దేశాలనుండి దిగుమతికి దొరికే ధాన్యం; ధరల స్థిరీకరణ సిఫారసులు.

భద్రాచలంలో 300 మందికి 'ఫ్లూ'

భద్రాచలం, జూన్ 24

ఇక్కడ 300 వరకూ ఇన్‌ఫ్లూయెంజా రోగులకు ప్రయివేటు వైద్యులు చికిత్స చేశారు.

భద్రాచలం రెవిన్యూ డివిజినల్ ఆఫీసర్ శ్రీ పి. సుబ్బయ్యచెట్టి, భద్రాచలం తాలూకా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ కోటగిరి కొండలరావుకు కూడ శీతజ్వరం సోకింది!

కామన్వెల్తు ఆర్థిక సమావేశావశ్యకత

కెనడా ప్రధాని డిఫెన్ బేకర్ ప్రతిపాదన

లండన్, జూన్ 24

సాధ్యమైనంత త్వరలో ఒట్టావాలో కామన్వెల్తు ఆర్థిక సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కెనడా ప్రధాని జాన్ డిఫెన్ బేకర్ నేడు సూచించాడు. కామన్వెల్తు రాజ్యాలమధ్య వాణిజ్య వ్యవహారాలకు సంబంధించిన ఒడంబడికలు జరిగినవి ఇది వరకు ఒట్టావాలోనే.

ఒట్టావాలో జరుపవలసిందిగా తాను సూచిస్తున్న కామన్వెల్తు ఆర్థిక సమావేశం కామన్వెల్తు రాజ్యాల వాణిజ్య వ్యవహారాలన్నింటినీ తుణ్ణముగా చర్చించాలని డిఫెన్ బేకర్ అన్నాడు, ప్రస్తుత కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో కామన్వెల్తు రాజ్యాలమధ్య వాణిజ్య విస్తరణ జరుగాలని అభ్యర్థించాలనికూడా ఆయన అన్నాడు.

కామన్వెల్తు నిర్వహణకు యీ వ్యాపారావకాశాలన్నింటినీ అందరికీ లాభ యోగ్యంగా వినియోగించుకోడం అవసరమని డిఫెన్ బేకర్ అభిప్రాయం వెల్లడించాడు. కామన్వెల్తు మున్ముందు ఎంతగానో కృషి చేయవలసిఉందనీఆతడుప్రస్తావించాడు.

కేంద్రార్థిక మంత్రిపై ఉద్యోగుల ముట్టడి

ఇన్‌కంటాక్స్ కార్యాలయాల తనఖీకి వచ్చినప్పుడు ఉద్రిక్త ప్రదర్శనలు

బొంబాయి, జూన్ 24

కేంద్రార్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి యీ వేళ మధ్యాహ్నం క్వీన్స్‌రోడ్‌లోని ఇన్‌కంటాక్స్ ఆఫీసుల తనఖీకి వచ్చినప్పుడు నినాదాత్మక ప్రదర్శనలు కావిస్తూ వెయ్యి మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులు ఆయనను ముట్టడించారు. చివరకు ఆయనను అతికష్టంమీద వాళ్ళమధ్యనుండి బయటికి కొంపోయి ఏడో కారులో పంపించి వేయడం జరిగింది.

ఇన్‌కంటాక్స్ ఆఫీసర్ల సమావేశంలో ప్రసంగించడానికి వచ్చిన శ్రీ టి. టి. కె. ముందుగా ఏర్పాటు చేసుకోనందున రెవెన్యూ ఉద్యోగుల యూనియన్ కేంద్రబోర్డు ప్రతినిధులకు ఇంటర్వ్యూ యివ్వ నిరాకరించడంవల్ల యీ ప్రదర్శనలు ప్రారంభమైనాయి. తనకు ప్రస్తుతం వ్యవధి లేదనీ తర్వాత ఏర్పాటు చేసుకొనికలువవలసిందనీ కేంద్రార్థిక మంత్రి అన్నారు. బోర్డు ప్రతినిధులు అప్పుడే ఇంటర్వ్యూను కోరారు. దానిపై ఆయన నిరాకరించడంతో ఉద్యోగులంతా ఉద్రిక్తులై కార్యాలయం విడిచిపెట్టి రోడ్డుమీద గుమిగూడారు. కృష్ణమాచారి కారును వెళ్ళనీయకుండా అడ్డుపేశారు. అప్పుడిక పోలీసులు వచ్చి ఆయనసుఅతికష్టంమీదతప్పించి మరో కారులో ఎక్కించి పంపించివేశారు.

చివరకు అదే కారులో ఉన్న కేంద్రార్థిక మంత్రి పర్సనకల్ సిస్టెంటు మీద, డ్రైయివరుమీద జనం వెయ్యి చేసుకున్నారు కూడా. తన కారులో ఎక్కడం అసాధ్యం అని గ్రహించి కృష్ణమాచారి కొంత దూరంనడిచి అక్కడ లభించిన పోలీసు జీపులో వెళ్ళిపోయారు. జనం మంత్రి కారుమీది పతాకాన్నిపీకి పారవేశారు.

ఈ ప్రదర్శనలు ముందుగా ఆలోచించి ఏర్పాటు చేయబడినవేనని భావించబడుతున్నది. ఈ గల్లంతు దాదాపు 15 నిముషాలు సాగింది. ఉన్న కొద్దిమంది పోలీసులూ గుంపును అదుపులో ఉంచజాలక పోయారు.

మంత్రికి వీడ్కోలు యివ్వడానికి వచ్చిన ఇన్‌కంటాక్స్ ఉన్నతాధికారులను యీ ఉద్యోగుల గుంపు ఏమీ చేయలేదు.

ఇన్‌కంటాక్స్ అధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్రార్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి క్రొత్తగా విధించబడిన ఖర్చుపన్ను, ఐశ్వర్యపు పన్నుల వసూళ్ళ దృష్ట్యా జాతీయార్థిక రంగంలో ఇన్‌కంటాక్సు అధికారులప్రముఖ పాత్రను వివరించారు. వసూళ్ళ విషయంలో ఎదురయ్యే కష్టాలనాయన పేర్కొని పన్నులు ఎగవేసే వారి నుండి జాగ్రత్తగా ఉదార స్వభావం చూపుతూ మర్యాదతో ప్రవర్తిస్తూ వసూళ్ళు రాబట్టాలని ఆయన కోరారు. కావాలని పన్నులు ఎగవేసే వారిపట్ల కఠిన చర్యలు తీసుకోవలసిందిగా కూడా ఆయన కోరారు.

ఇన్‌కంటాక్సుకమిషనర్ శ్రీ ఎన్. డి. మెహరోత్రా మంత్రిని ఆహ్వానించారు.

భారీ నిర్మాణాలను చేపట్టనేవద్దు

ప్రమోషన్లు, స్టేషనరీ పోస్టేజివాడకం, విద్యుచ్ఛక్తి వినిమయాల్లో పొదుపరితనం చూపాలని ఆదేశం

న్యూఢిల్లీ, జూన్ 24

ఎక్కువగా ఉక్కు, సిమెంటూ అవసరమయ్యే భవనాల నిర్మాణాలను చేపట్ట వలదని కేంద్ర గృహ నిర్మాణ సప్లయిశాఖ ఆదేశిస్తున్నది. ప్రజాధనవినియోగంలో సాధ్యమైనంతగా పొదుపరితనం చూపేందుకుగాను ఇక వ్యాపార విషయంగాను పారిశ్రామిక విషయంగాను జరుపవలసివచ్చే నిర్మాణాల్లో దేశీయ వస్తువులనే వాడాలని కూడా ఆదేశింపబడింది. ఇక తప్పించుకోరాని పరిస్థితిలో తప్పనిసరిగా దిగుమతినికూడా ప్రోత్సాహపరచరాదని ప్రింటింగ్, స్టేషనరీల చీఫ్ కంట్రోలరును కేంద్రం కోరింది.

మరింతగా ఖర్చును తగ్గించేందుకు తాత్కాలిక అవసరాల్లో ఉద్యోగుల ప్రమోషన్లు ఆపివేయ వలసిందిగా కూడా సూచన ఆదేశించింది, తదనుకూలంగా వర్క్స్ గృహ నిర్మాణ సప్లయిశాఖలో సెలవులమీద వెళ్ళిన ఉద్యోగస్థుల స్థానంలో తాత్కాలికంగా ఎవ్వరినీ నియమించడం లేదు. పోస్టేజీ, స్టేషనరీల వాడకంకూడా తగ్గించవట్లు జరగాలనీ, అత్యవసరమనీ పూర్తిగా నిర్లక్ష్యం జరిగేటట్లు చెలిగ్రాము లివ్వరాదనీ, విద్యుచ్ఛక్తి వాడుకోడంలో కూడా పొదుపరితనం చూపాలనీ అధికారులకు తెలియజేశారు.

పొదుపరితనం చూపవలసిన ఇతర అంశాలను సూచించ వలసిందిగా కూడా అధికారులకు విజ్ఞప్తి చేయబడింది. వర్క్స్ శాఖ కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. సర్దేసాయ్ అధ్యక్షతన ఒక ఎకానమీ బోర్డుకూడా ఏర్పాటైంది.

DIAL 5505
HANAGRAPH
FOR GOOD PHOTOGRAPHS

ACCURATE DISPENSING
GANESH
MEDICAL HALL
Sultan Bazar-Hyderabad
PHONE 154401

తెలంగాణా సహకార సంస్థలు

1957-58 సంవత్సర కార్యక్రమం

హైదరాబాద్, జూన్ 24

1956-57 సంవత్సరానికై తెలంగాణా ప్రాంతంలో సహకారసంస్థల అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక కార్యక్రమమంటూ రూపొందింపబడలేదు. ఒక నిర్ణీత కార్యక్రమం లేకున్నా అవసరమైన ప్రతిస్థలంలో పెద్దసైజు సొసైటీలు ఏర్పరచబడినవి. ఈ కాలంలో 45 పెద్దసైజు సొసైటీలు ఏర్పరచబడాలని నిర్ణయం తీసుకొనబడిన 1957 మార్చి ఆఖరు వరకు 26 సొసైటీలు మాత్రమే ఇట్టివి ఏర్పరచబడియున్నవి. 1957 మే ఆఖరు వరకు ఈ ప్రాంతంలోగల మొత్తం పెద్దసైజు సొసైటీలు 38.

వర్తమాన సంవత్సరంలో ఈ సొసైటీలందు మేనేజరియల్ సిబ్బంది హెచ్చింపబడగలదు. ఈ సొసైటీలకు మరియు సహకార కేంద్ర బ్యాంకులకు షేర్ క్యాపిటల్‌కై రిజర్వు బ్యాంకునుండి రు 11.49 లక్షల అప్పు కోరబడినది.

ఈ సమీక్షాకాలంలో వ్యవసాయ పరపతి సహకార సంస్థలు రు 73.61 లక్షల అప్పుల వ్యవసాయదారులకు ఇచ్చినవి. 1957 మే ఆఖరు వరకు 3184 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంస్థలు కలవు. ఇవి 38.4 శాతము గ్రామాలకు 9 శాతము గ్రామీణ కుటుంబాలకు తోడ్పడుచున్నవి.

1957-58 సంవత్సర కార్యక్రమం 150 పెద్దసైజు సొసైటీల స్థాపనకు ఉద్దేశిస్తున్నది. తెలంగాణా ప్రాంతపు పరపతి సహకార సంస్థలకు ప్రభుత్వపు షేర్ క్యాపిటల్ రు. 18.57 లక్షలు, స్వల్పకాల దీర్ఘకాల అప్పులు తెలంగాణాలో ఎంతగానో రు. 85 లక్షలు మరియు 16 లక్షలు ఇవ్వబడినాయి. ఈ కార్యక్రమం అమలు సందర్భంలో తెలంగాణా ప్రాంతానికి ఒక డిప్యూటీ రిజిస్ట్రార్ల సర్కిల్ క్రొత్తగా ఏర్పరచ ఉద్దేశింపబడినది. కార్యక్రమం అమలుకుగాను తెలంగాణాలో రు. 2.71 లక్షలు ఖర్చు చేయబడగలదు.

మళ్లీ జర్నలిస్టు కావాలని మంత్రి తహతహ

మోగా, జూన్ 24

పంజాబ్ ఉపముంత్రి శ్రీ యాష్ ఆదివారంనాడు విలేఖరులతో మాట్లాడుతూ తాను ఎప్పుడయినా మంత్రి వర్గం నుండి రాజీనామాయిచ్చి తిరిగి పత్రికా రచయితను కావచ్చునని అన్నారు. తనపత్రిక మిలాప్ ఉర్దూ దినపత్రికలో వ్యాసాలు వ్రాయడానికి యిష్టము వీలుండటంలేదని, మంత్రి వర్గంలో తనకు ఎట్టి ఇబ్బంది లేకపోయినా, వ్రాయాలనే తన తృష్ణ తీరడంలేదని ఆయన అన్నారు.



రిస్టువాచ్
రు. 6/- మాత్రమే.



15 జాయల్స్‌తో 5 సం॥ గ్యారంటి తిరిగి గొలుసుతో సహా రు. 6/- లు ఫ్రెస్ మేడ్ రిస్టువాచ్.

పోస్టేజి రు. 1-4-0 అధికము అంగీకరించినచో డబ్బు వాపసు ఇవ్వబడును. ఈ స్కీము రోమన్ ఫాన్ ఇన్ సర్ల వ్యాపారాభివృద్ధికి ప్రవేశపెట్టబడినది.

Indo Commercial Agencies (G.P.H.) Faridabad (P.)

మదినదర్‌బార్ అగర్ బత్తి
రిజిస్టర్డ్
అన్నిరకముల బత్తీలకంటే శ్రేష్ఠమైనది

హేవళంబి నం॥ జ్యేష్ఠ బహుళ ద్వాదశి
ఉ. 7-41 కృత్తిక. సా. 6-25
ఉ.వ. 6-25 మొ; 8-1వరకు. కృత్తిక
1957 జూన్ 25 మంగళవారం-
గాలివాహనశకం తేది: (4.4.1879)

దేహం: ఆత్మ

మన నివాసం ఏక దేహంలోనే అనే తప్పు అభిప్రాయం మనలను విడనాడ నంతవరకు మనకు ఆత్మదర్శనం కాజాలదు.

ఆత్మ ఏ ఒక్క దేహంలోనో వుండదు, అనేక దేహములందు ఉండును. అట్టి దేహములలో మన దేహం ఒకటి.

—వినోబా.

గోలకొండ పత్రిక

పో॥ నెం. 3280

1957 జూన్ 15

మంగళవారము

అధిక ఆహార ఉత్పత్తి

ఆహార ధాన్యాల ఉత్పత్తిని యెక్కువ చేయవలసిన ఆవశ్యకత దేశమంతటను సర్వజనులచేత అంగీకరింపబడుచున్న సత్యము. మన మొదటి పంచవర్షప్రణాళికలో వ్యవసాయమునకు అధిక ప్రాధాన్యత యీయబడి యుండెను. మొదటి సంవత్సర ప్రణాళికా కాలమున దేశము ఆహార విషయమున స్వయం సమృద్ధమైనదని భావింపబడి రెండవ పంచవర్షప్రణాళికా కాలమున పరిశ్రమలకు అధిక ప్రాధాన్యత యీయబడినది. కాని గడచిన సంవత్సరము అనుభవమువలన దేశములో ఆహార వస్తువుల విషయమున స్వయం సమృద్ధత సిద్ధించలేదని వెల్లడి యగుచున్నది. వ్యవసాయమునకు రెండవ పంచవర్ష ప్రణాళిక కాలమునగూడ ఇతోధిక ప్రాధాన్యత యీయవలసిన ఆవశ్యకత కలదని మొన్న క్రొత్తఢిల్లీలో సమావేశమైన నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ అంగీకరించినది. ఇది రైతులు మరియు ప్రజలు సంతోషించదగిన విషయము. అందుచేత కేంద్ర ప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ఆహారోత్పత్తికి ఇకముందు ఇంకను యెక్కువ ప్రోత్సాహము యీయవలసియున్నది.

పత్రికలలో ప్రకటితమైన వార్తల ప్రకారము భారతప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ యీ విషయములో సవివరముగా ఒక లేఖను వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు వ్రాసినట్లు తెలియుచున్నది ఈ లేఖలో శ్రీ నెహ్రూ ఉద్ఘాటించిన విషయాలు ప్రత్యేకముగా గమనించదగి యున్నవి. నీటి పారుదల సౌకర్యాలవలన దేశము అత్యధిక లాభము పొందవలెనని శ్రీ నెహ్రూ తెలిపియున్నారు. గడచిన కొన్నిసంవత్సరాలలో మన దేశమున పెద్ద ప్రాజెక్టులు మరియు చిన్న ప్రాజెక్టులు యెన్నియో నిర్మాణము చేయబడినవి; నీటి పారుదల సౌకర్యాలు యెంతయో అభివృద్ధి చేయబడినవి. ఇందుకు అనుగుణముగా ఆహార ఉత్పత్తిలో అభివృద్ధి సాధింపబడుట అవసరము. కొన్ని సందర్భాలలో యెక్కువ నీటి పన్నుకు బెదరి రైతులు నీటి పారుదల సౌకర్యాలవలన తగిన లాభము పొందుటకు వెనుదీసినచో యెక్కువ నీటి పన్నును తగ్గించుటకు రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలను తీసికొనవలెనని శ్రీ నెహ్రూ సూచించియున్నారు. ఈ సూచనకు అనుగుణముగా వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు యీ విషయమై అవసరమైన విచారణగావించి తగిన చర్యను తీసికొనుట అవసరము.

ఎరువులు, ధాన్యాలు మొదలైనవానిమీద విధింపబడుచున్న అమ్మకపు పన్నువలన అధిక ఆహార ఉత్పత్తికి ప్రతిబంధకముయేమైన కలుగుచున్నదెమోనను అనుమానమునుకూడ శ్రీ నెహ్రూ వెల్లడించియున్నారు ఈ అనుమానమును గూర్చికూడ తగిన పరిశీలన జరుపబడుట అవసరము. రైతులకు ఎరువులు, విత్తనాలు సరసమైన ధరలకు అందజేయుటలో తగిన శ్రద్ధ వహించుట చాలా ముఖ్యమని మేము మనవి చేయుచున్నాము. ఎక్కువ ఉత్పత్తికి బోనస్‌లను యిచ్చుటగూడ అవసరమని శ్రీ నెహ్రూ సూచించియున్నారు. అధిక ఆహార ఉత్పత్తిని ఒక ఉద్యమముగా రూపొందజేసి, దానిని పల్లె పల్లెకు, రైతు రైతుకు అందజేయవలెనని శ్రీ నెహ్రూ సూచించియున్నారు.

మనది వ్యవసాయ దేశము; మన ఆర్థికవ్యవస్థకు పల్లెపట్టులు, రైతులు పునాదులు- కాని మన దేశములో ఆహారముయొక్క ఉత్పత్తి మన దేశ అవసరాలకు సరిపోని పరిస్థితి సంభవించుట శోచనీయము. నిజానికి ఆహార ధాన్యాలు ఎగుమతి గావించి, విదేశ సొత్తెములనుగూడ సంపాదించవలసినస్థితి మన దేశమునకు కలదు. అందుచేత యీ విషయమై తగిన శ్రద్ధ తీసికొనబడి, రైతుకు తగిన సదుపాయాలు చేయబడి, అధిక ఆహారోత్పత్తి ఉద్యమము విజయవంతముగా నిర్వహింపబడి, దేశము అతి త్వరలో ఆహార విషయమున స్వయం సమృద్ధమగుటయేకాక విదేశాలకుగూడ ఎగుమతి చేయగలిగిన శక్తిని సంపాదించగలదని ఆశించుచున్నాము. ఈ విషయమున ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తమ స్థానిక పరిస్థితులకు అనుగుణముగా, వ్యవసాయ అభివృద్ధికి సర్వవిధముల ప్రోత్సాహము లభింపజేయగలవని విశ్వసించుచున్నాము.

సైనిక కళాశాలలో "సుబేదార్ డ్రిల్" ఉద్యోగం

మొదటిసారిగా భారతీయుని నియామకం

న్యూఢిల్లీ, జూన్ 24

డెహ్రాడూన్‌లోని సైనిక కళాశాలలో సుబేదార్ డ్రిల్ ఉద్యోగానికి మొట్టమొదటి సారిగా భారతీయుడు నియమింపబడియున్నారు. ఆయన దక్షిణ భారత దేశంలో మధుర జిల్లాలో బోడినాయికెనూర్ గ్రామ వాస్తవ్యుడైన సుబేదార్ ఎస్ ఎస్ మహమ్మద్ ఇంతవరకూ ఆ ఉద్యోగాన్ని బ్రిటిష్ వారంట్ ఆఫీసర్ నిర్వహిస్తూ వచ్చారు.

సుబేదార్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ 1942వ సంవత్సరంలో సైనిక దళంలో చేరి, మద్రాసు దళంలో పనిచేశారు. స్వయంశక్తి కలవ ప్రతిభవలన ఆయన, యీ ఉన్నతోద్యోగాన్ని సాధించుకోగలిగారు.

ఘానాకు కొత్త గవర్నర్ జనరల్

లండన్, జూన్ 24

ఇటీవలనే స్వాతంత్ర్యాన్ని పొందిన ఘానాకు గవర్నర్ జనరల్‌గా సర్ చార్లెస్ స్థానంలో లార్డు లిస్టోవెల్ (కార్మిక పక్షం) నియమింపబడినారు.

ఇండియా బర్మాలు స్వాతంత్ర్యాన్ని పొందకముందు ఆ దేశాలకు సెక్రెటరీ ఆఫ్ స్టేటుగా పనిచేసిన లార్డులిస్టోవెల్ లార్డ్ససభలో కార్మిక పక్ష నాయకుడుగా పనిచేశారు.

త్రివేండ్రమ్‌లో ఫైనాన్సు కమిషన్

త్రివేండ్రమ్, జూన్ 24

ఫైనాన్స్ కమిషన్ చైర్‌మెన్ కె. సంతానం మరియు దీనిసభ్యులు ఇక్కడికి వచ్చారు వీరు కేరళలో 30వ తేదీవరకు ఉంటారు.

పిచ్చివారికి మెదడు ఆపరేషన్లు

ఆక్లండ్ (న్యూజీలాండ్) జూన్ 24

గత పదేండ్లలో 300మంది పిచ్చివారికి న్యూజీలాండ్‌లో మెదడుకు ఆపరేషన్ చేయడం జరిగింది

అతి సున్నితమైన ఈ ఆపరేషన్ జరిగిన వారిలో నగరమంది (151 మంది) తిరిగి స్వస్థులై తమ తమ పనులలోనికి వెళ్ళారు. 36 కేసులలో ఆపరేషన్ వలన ఎట్టిమార్పు కలగలేదు. 12 గురు ఆపరేషన్ అనంతరం మరణించారు.

ఆక్లండ్‌కు చెందిన ఇరువురు న్యూరోసర్జన్లు ఈ ఆపరేషన్లు చేశారు.

తెలంగాణా ప్రాంత వస్త్ర వ్యాపారుల హర్తాళ్

ముఖ్యమంత్రి వ్యాపారస్థుల ప్రతినిధుల కలవాలని అపీల్

హైద్రాబాద్, జూన్ 24

సికింద్రాబాదు, హైదరాబాదు-మరియు పలుచోట్లలో నేటికి ఎనిమిది రోజులనుండి విజయవంతముగా హర్తాళ్ జరుపుచున్న వ్యాపారస్తుల యిబ్బందులు ప్రజలు భరించలేని తన్నాయి. ఇంతవరకు ప్రభుత్వము దృష్టికి తెచ్చినను యీ సమస్యను పరిష్కరించక పోవటం విచారకరం ముఖ్యమంత్రిగారు వ్యాపారుల యిబ్బందులను గూర్చి విచారించెదమని పత్రికలలో ప్రకటన చేసినారు- వ్యాపార సంస్థల ప్రతినిధుల వారు కలుసుకొని వారి ఇబ్బందుల చర్చించవ తనను అని బి ఆర్. పొటయ్య తెల్పుచున్నారు.

తనజీతంలో కోతకు స్పీకర్ అంగీకారం

తిరుపతి, జూన్ 24

లోకసభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్, డిప్యూటీ స్పీకర్ సర్దార్ హుకంసింగ్ జూలై 1 నుండి తమ జీతాలలో 10 శాతం కోతకు ఆమోదించినట్లు నేడిక్కడ తెలిసింది.

పరిపాలనలో పొదుపు ఆవశ్యకతను గురించి ప్రధానినెహ్రూ చేసిన విజ్ఞప్తి ఫలితంగా ఈ కోతకు అంగీకరించబడింది.

ద్వితీయ ప్రణాళికలో మార్పు లేకుంటే ప్రజలు త్యాగాలకు సిద్ధపడాలి

లేకుంటే ప్రణాళికాకాలం ఐదేండ్లకు మించి పొడిగించబడక తప్పదని శ్రీ దేశ్‌ముఖ్

సాంగ్లీ, జూన్ 24

ద్వితీయ పంచవర్ష ప్రణాళికను మార్పుకు గురిచేయకుండా ఉంచాలనే ప్రభుత్వ నిర్ణయంవలన ప్రజలుఅనేక త్యాగాలు చేయడానికి సిద్ధంగాఉండవలసి వస్తుందని కేంద్ర ప్రభుత్వ మాజీ ఆర్థికమంత్రి శ్రీ సి-డి- దేశ్‌ముఖ్ సాంగ్లీ రోటరీక్లబ్ సమావేశంలో మాట్లాడుతూ అన్నారు-

ప్రజలు అట్టి త్యాగాలకు సిద్ధంగా ఉన్నారో లేరో వచ్చే జులై, ఆగస్టు మాసాలలోనిర్ణయంకాగలదని ఆయన అన్నారు. అయితే వచ్చే తరంవారి సంక్షేమార్థం ఈ పంచవర్ష ప్రణాళికకు మరికొన్ని త్యాగాలు చేయడానికి ప్రజలు సిద్ధంగాలేరని తానుభావిస్తున్నానని ఆయన అన్నారు.

దానివలన ప్రణాళిక అయిదేండ్లలో పూర్తికాదనీ, అయితే దేశ అభివృద్ధి వివిధంగానూ కుంటుపడదని శ్రీ దేశ్‌ముఖ్ అన్నారు

ప్రణాళికలో విద్యా, ఆరోగ్యాలకు కేటాయించిన మొత్తాన్ని తగ్గించవలదని శ్రీ దేశ్‌ముఖ్ భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

దేశంలోని విశ్వవిద్యాలయ విద్యార్థి అభివృద్ధిని ప్రస్తావించి యువకులలో మంచి శీలాన్ని పెంపొందింపలేకపోతే విద్యకైచేసే ఖర్చంతా వ్యర్థమేనని ఆయన అన్నారు. మాతృభాష లేక ప్రాంతీయ భాష విశ్వవిద్యాలయ స్థాయిలో కూడ బోధనా భాషగా ఉండాలి. అయితే సెకండరీ పాఠశాలలలో ఆ రేండ్ల బోధనద్వారా ఇంగ్లీషు స్థాయిని కూడా పొందింపబడాలని ఆయన అన్నారు.

విద్యార్థులకు వారు ఎంచుకొనే వృత్తి విషయమై తగు మార్గదర్శకత్వము సహింపబడవలసిన అవసరాన్ని కూడ శ్రీ దేశ్‌ముఖ్ పేర్కొన్నారు.

ఇండియా నుంచి అమెరికాకు వెండి

జెర్సీ నగరం, (న్యూజెర్సీ) జూన్ 24

ఇండియా అమెరికాకు యుద్ధకాలంనాటి బాకీ క్రింద చెల్లింపటానికి అంగీకరించిన వెండి తాటాకు రెండో కిత్తా ఇక్కడికి చేరింది.

మంగళవారం నాడు ఇక్కడికి చేరిన వెండి రెండోకిత్తా చెల్లింపు- మొదటిది మేనెల 31వ తేదీన చేరింది. మొదటిది 63 టన్నులు తూకం గల 6,493 వెండి కడ్డీలు ఉన్నవి. ఈ మొత్తం ఎస్- ఎస్. అడమ్స్ అనే నౌకలో వచ్చింది- ఈ నౌక అమెరికన్ ప్రెసిడెంట్ లైన్‌కు చెందింది.

అమెరికా రెండో ప్రపంచయుద్ధకాలంలో ఇండియాకు 226 మిలియన్‌ల డాలర్ బాన్సులు వెండి అప్పుగా ఇచ్చింది. అందులో 172 మిలియన్‌ల డాలర్లు వెండిని తిరిగి అమెరికాకు చెల్లించడానికి ఇండియాప్రభుత్వం పూనుకొన్నది. కాగా మిగతా 54 మిలియన్‌ల డాలర్లు అప్పులను వెండిని పాకిస్తాన్ చెల్లించడానికి అంగీకరించింది. ఈ రెండు దేశాలకు స్వాతంత్ర్యం వచ్చేనాటికి ఆ అప్పు అయిన మొత్తం ఇది.

క్షయవ్యాధికి కొత్తమందు

టోక్యో, జూన్ 24

క్షయ వ్యాధికి బాగా పనిచేసే స్ట్రెప్టోమైసిన్ లాటి మరోకొత్త ఏంటిబయాటిక్ మందును జపానులో కనుగొన్నట్లు తెలుస్తున్నది-

నేలలోని ఏంటినోమైసెస్‌లో తయారయ్యే "కనమైసిన్" అనబడే ఆ మందును కనుగొన్నట్లు జూన్ 29వ తేదీ జపాను క్రిమినిమితి లాంఛన ప్రాయంగా ప్రకటిస్తుంది-

జాతీయ ఆరోగ్య సంస్థకు చెందిన డా॥ హమూటి ఉమేజవ దీనినికనుగొన్నారు- మూడేండ్ల క్రితమే ఆయన దీన్ని తయారుచేసి పేలు, గినియా పందులకు వాడి చూడగా అద్భుతంగా పని చేసింది- స్ట్రెప్టోమైసిన్‌కు ఎదురు తిరిగిన క్రిములుకూడా ఈ మందు ధాటికి తట్టుకోలేక పోయినవి-

మంత్రులు, శాసన సభ్యులకు వయః పరిమితి

ప్రభుత్వోద్యోగులకు వలెనే ఎందుకుఉండరాదని ఆచార్య వినోబాభావే ప్రశ్న

పూనా, జూన్ 24

హైకోర్టు న్యాయమూర్తులు, యితర ప్రభుత్వోద్యోగులకు వలె మంత్రులు, శాసన సభ్యులకు కూడ పదవిలో ఉండగల వయస్సు పరిమితిని నిర్ణయించాలని ఆచార్య వినోబాభావే అభిప్రాయ పడుతున్నారు.

ఒకసారి ప్రవేశించిన తర్వాత యిక ఆ పదవిని వీడని తత్వాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

'భూదాన్' ఆంగ్ల వారపత్రికలో ఆచార్య వినోబాభావే ఒక వ్యాసాన్ని వ్రాస్తూ పదవుల్ని పట్టుకొనవలసిన అవసరం ఉండేతత్వం జాతీయ బలహీనత అనీ, అది నిన్నటి యత్నను సూచిస్తుందనీ, దాన్ని వదలించుకోవాలనీ ఆయన సూచించారు.

కాంగ్రెసు నాయకులలో పదవీ వ్యామోహం పెరిగిందని కాంగ్రెసు వాదులే యిటీవల ఆత్మపరీక్ష చేసుకోవడాన్ని ప్రస్తావించి ఆచార్య భావే యిలా వ్రాస్తున్నారు: "ఒకసారి ఏదో అవకాశం దొరికిందంటే అతడిక అందులో ప్రవేశించి దానిని విడువకుండా కూర్చుంటాడు. ఎవరయినా బయటకు గెంటే వరకూ ఆ పదవిని వీడడు. ఇది జాతీయ బలహీనత. హైకోర్టున్యాయమూర్తులు, ప్రభుత్వోద్యోగులకు వయఃపరిమితి ఉన్నప్పుడు ఎన్నికైన ప్రతినిధులకు మంత్రులకు ఎందుకు ఉండరాదు?

"ప్రజలలో నిశ్చలత పెరుగుతున్నది. దీనిని నివారించడానికి హనుమంతుని పూజించడాన్ని ప్రచారం చేయాలి.

"రాష్ట్ర శాసనసభలో భూదాన శాసనాన్ని చేయించమని కోందరు నన్ను కోరుతున్నారు కాని అది చాల విచారకరమైన వైఖరి. దాన్ని బట్టి శాసనసభ తప్పించి గత్యంతరం లేదనే వైఖరి వెల్లడవుతుంది.

"స్వరాజ్యం అంటే బాధ్యత ప్రతివారు స్వేచ్ఛను అనుభవించాలి నవసమాజనిర్మాణంలో భాగస్వామి కావాలి ప్రభుత్వం మన ప్రతిబింబమే అదివిప్లవాత్మకమైన మార్పును తేలేదు నిజమయిన మార్పు మానవుని హృదయంలోనే రావాలి. గ్రామదానం చాల విప్లవాత్మకమయినది అదికార్యరంగంలో నున్న స్వరాజ్యం."

పంజాబ్‌లో సహకార గార్డెన్ కాలనీపథకం

20 వేల ఎకరాల భూమిలో నెలకొల్పు పంజాబ్ ప్రభుత్వ నిర్ణయం

సిమ్లా, జూన్ 24

సుమారు 20వేల ఎకరాల భూమితో సహకార గార్డెన్ కాలనీ పథకాన్ని రాష్ట్రప్రభుత్వంప్రారంభిస్తుందని పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ నేడిక్కడ అన్నారు. 20 ఎకరాల ప్లాట్లలో ఏర్పాటు చేయబడ్డ ఒకో కాలనీలో 250 నుండి వెయ్యి ఎకరాలవరకూ భూమి ఉంటుంది-

అఖిల భారత హార్టికల్చరల్ పరిశోధకుల తృతీయ మహాసభలో ప్రసంగిస్తున్న శ్రీకైరాన్ పుష్ప ఫలవృక్ష పరిశ్రమను అభివృద్ధి పరచడం చాల అవసరమన్నారు-

మద్రాసు జర్నలిస్టులచే పోరాట నిధి

సేకరణకు నిర్ణయం

మద్రాసు, జూన్ 24

మద్రాసు జర్నలిస్టుల యూనియన్ నిన్న సాయంత్రం జరిపిన ప్రత్యేక సమావేశంలో పోరాటనిధి అంటూ ఒక దానిని ఏర్పాటు చేయ నిర్ణయించినది. ఈ సంఘ సభ్యులు నెలకు ఒక రోజు చొప్పున వేతనాన్ని ఎక్స్ పెన్సెస్ ఫేపర్స్ వారు సుప్రీం కోర్టులో పెట్టిన పిటిషన్లపై తీర్పు ఇవ్వబడేవరకు ఈ నిధికి ఇవ్వాలని కోరబడినది. జూలై మొదటి తేదీ నుండి 7వ తేదీవరకు ఆక్షేపణ రం జరుపుటకు గూడా తీర్మానింపబడినది

డాక్టర్ కె. ఎస్. కృష్ణన్ బ్రుసెల్స్ ప్రయాణం

క్రొత్తఢిల్లీ, జూన్ 24

జాతీయ భౌతిక పరిశోధనాలయం డైరెక్టర్ భారతదేశపు ప్రఖ్యాత ఫిజిస్టు అగు డాక్టర్ కె-ఎస్- కృష్ణన్ బ్రుసెల్స్‌కుబయలు దేరారు. అక్కడ 25వ తేదీనుండి ఇంటర్ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ యూనియన్స్ ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశ జరుగుతుంది. శ్రీ కృష్ణన్ 1955 నుండి ఈ కౌన్సిల్‌కు ఉపాధ్యక్షుడు.

నాగపూర్‌లో ప్లూవ్యాధి

నాగ్‌పూర్, జూన్ 24

నాగపూర్‌లో ఇన్ఫ్లుయెంజా వ్యాపించి ఇరువది రోజులయినా ఇంకా ఇది ఏమాత్రం తగ్గు ముఖం పట్టలేదు. ఇంతవరకు కనీసం ఈ నగరంలో ఇరువదివేల మందికి ప్లూవ్యాధి సోకినది. మరొక వారంవరకు ఇక్కడి విద్యాసంస్థలు మూసివేయబడినవి.

భారత చిత్ర కళాభివృద్ధి

ఆర్చర్ ప్రసంగం

లండన్, జూన్ 24

విక్టోరియా ఆల్బర్ట్ మ్యూజియమ్‌లో భారత విభాగానికి సంరక్షకుడు, భారత చిత్ర కళను గురించి బ్రిటన్‌లో బాగా తెలిసిన ముఖ్యులలో ఒకరు అయిన డబ్ల్యూ. జి. ఆర్చర్‌గారు, రాయల్ ఆర్ట్స్ సొసైటీ యొక్క కామన్వెల్తు భాగమందు సర్ జార్జిబర్డ్‌వుడ్ స్మారక సందర్భంగా జరిగిన సమావేశంలో ఉపన్యసించారు. దీనికి బ్రిటన్‌లోని అనేక మంది భారతీయులు వచ్చారు. భారత చిత్ర కళలోని సంగీతం, కవిత్వ లక్షణాలను గురించి ఆర్చర్‌గారు ఉపన్యాసంచేశారు. తన ఉపన్యాసానికి ముందు ఆయన, భారత చిత్ర కళా పతనకు, శిల్పముల సంరక్షణకు కూడ సర్ జార్జి బర్డ్‌వుడ్ గారు తన జీవితంలో సగానికి పైగా వినియోగించారని అన్నారు. ఆర్చర్ తన ఉపన్యాసంలో, 18 వ శతాబ్దమందు భారత చిత్ర కళాభివృద్ధిని గురించి సవిస్తరంగా తెలియజేశారు.

కేంద్ర డిప్యూటీ మంత్రి జైనుఖ్‌లాల్ హత్తి

హైద్రాబాదుకు రాక

హైద్రాబాద్, జూన్ 24

ఇరిగేషన్ మరియు విద్యుచ్ఛక్తి డిప్యూటీమంత్రి జైనుఖ్‌లాల్‌హత్తి నేడు ఢిల్లీనుండి ఇక్కడికి వచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ ఇరిగేషన్ మరియు విద్యుచ్ఛక్తి మంత్రి జె.వి- నరసింగరావుగారు వీరికి స్వాగతంచెప్పారు.

ఈ మధ్యాహ్నం స్థానిక అధికారులతో సంప్రదించిన తర్వాత శ్రీ జె.వి-ని వెంటనిడుకొని నాగార్జునసాగర్ డామ్ ప్రాంతానికి వెళ్లారు. హత్తి రేపు హైద్రాబాదుకువస్తారు. సాయంత్రం నెల్లూరుకు రైలులో వెళ్లుతారు. నెల్లూరు జిల్లా పర్యటనను సందర్శించిన తర్వాత 26వ తేదీ మద్రాసుకు వెళ్ళుతారు.

భారత చిత్ర కళాభివృద్ధి

ఆర్చర్ ప్రసంగం

లండన్, జూన్ 24

విక్టోరియా ఆల్బర్ట్ మ్యూజియమ్‌లో భారత విభాగానికి సంరక్షకుడు, భారత చిత్ర కళను గురించి బ్రిటన్‌లో బాగా తెలిసిన ముఖ్యులలో ఒకరు అయిన డబ్ల్యూ. జి. ఆర్చర్‌గారు, రాయల్ ఆర్ట్స్ సొసైటీ యొక్క కామన్వెల్తు భాగమందు సర్ జార్జిబర్డ్‌వుడ్ స్మారక సందర్భంగా జరిగిన సమావేశంలో ఉపన్యసించారు. దీనికి బ్రిటన్‌లోని అనేక మంది భారతీయులు వచ్చారు. భారత చిత్ర కళలోని సంగీతం, కవిత్వ లక్షణాలను గురించి ఆర్చర్‌గారు ఉపన్యాసంచేశారు. తన ఉపన్యాసానికి ముందు ఆయన, భారత చిత్ర కళా పతనకు, శిల్పముల సంరక్షణకు కూడ సర్ జార్జి బర్డ్‌వుడ్ గారు తన జీవితంలో సగానికి పైగా వినియోగించారని అన్నారు. ఆర్చర్ తన ఉపన్యాసంలో, 18 వ శతాబ్దమందు భారత చిత్ర కళాభివృద్ధిని గురించి సవిస్తరంగా తెలియజేశారు.

అత్యంత వేగంగల రాకెట్ నిర్మాణం

సిన్సినాటి, జూన్ 24

ప్రపంచంలో ఏ భాగానికైనా 2 గంటలలో ప్రయాణం చేయగల రాకెట్ నిర్మాణం ఇక 25 సంవత్సరాలలో సాధ్యం కాగలదని జనరల్ ఎలెక్ట్రిక్ ఇంజనీర్లు జోస్యం చెబుతున్నారు 1960-70 మధ్యనాటికి రాకెట్ల నిర్మాణం మిలియన్ డాలర్ల వ్యాపారం కాగలదని కూడా వారు జోస్యం చెబుతున్నారు.

విప్పటానికి వీలైన హెలికాప్టరు

వాషింగ్టన్, జూన్ 24

ఏ భాగానికి ఆ భాగం విప్పి చేయడానికి వీలైన హెలికాప్టర్ ఒకదానిని అమెరికా నౌకాశాఖ కోసం తయారుచేస్తున్నారు. ఇది 250 పౌనులయింది. దీనిని పారాచూట్ ద్వారా జారవిడవవచ్చును.

వివిధ దేశాల మధ్య మైత్రి ఆవశ్యకత

స్వీడన్ విందులో నెహ్రూ వివరణ

సాక్‌హెల్మ్, జూన్ 24

వివిధ దేశాలు, ప్రజల మధ్య మైత్రిని నెలకొల్పుకోవడానికి వ్యక్తిగతంగా ఒకరినొకరు కలిసేటట్లు సంబంధాల్ని పెంపొందించుకోవడం ముఖ్యమని భారత ప్రధాని నెహ్రూ స్వీడిష్ విదేశాంగ శాఖ నిన్న రాత్రి ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ అన్నారు.

స్వీడిష్ ప్రధాని ప్రతిపాదించిన టోస్టుకు సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ యిలా అన్నారు. "మీరు నన్ను మిత్రునిగా పేర్కొన్నారు. మీరు నా వ్యక్తిగత ఉన్నత గౌరవం యిచ్చి మీరు అనుమతిస్తే నేను కూడ మిత్రుడిగా మాట్లాడుతాను. తాను స్వీడన్ యిప్పటికే గడిపిన రెండు రోజులలో చాల కాలం వరకూ జ్ఞాపకముండే అనుభవాల్ని పొందానని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రస్తుత కాలంలో వివిధ దేశాల ప్రజలు ఒకరినొకరు కలుసుకోవడం గాక యాత్రికులుగా "దాదులు" కూడ జరిగినవని నెహ్రూ అన్నారు ఇట్టి శాంతియుతమైన "దాదులు" ఇండియా, స్వీడన్‌లపై కూడ జరిగినవి

పోదీ అరేబియాపైనూ కొరకై డాలర్ల "దాడి" జరిగింది. అది మరో విధమైన దాడి.

భారతదేశ విధానంలోని మూల సూత్రాలు శాంతి, అహింసలు, నేటి ముఖ్య సమస్యలు "మానవుడు, యంత్రాలు" సంబంధించినవని శ్రీ నెహ్రూ అన్నారు. "భవిష్యత్తు ఎలా ఉంటుందో నాకు స్పష్టంగా గోచరించడం లేదు. ప్రస్తుతం సమస్యలు చాల విషమ దశలో ఉన్నవి.

"భారతదేశంలో తన నాయకత్వంపై వచ్చే విమర్శను ప్రస్తావించి భారతదేశం ఏకీకృతంగా ఉండాలని తాను కోరడంలేదనీ, అది స్వతంత్ర దేశంగా ఉన్నా అందరి విభిన్నతను పరిపోషించడమే తన అభిమతమనీ శ్రీ నెహ్రూ అన్నారు.

భారతదేశపు పంచవర్ష ప్రణాళికను ప్రస్తావించి మాకు అవి ప్రణాళికా మాత్రమే కాదు. అంతకంటే ఎక్కువయినది. అభివృద్ధిని సాధించి పురోగమించడంద్వారా అశోక సమరం" అని ఆయనన్నారు.

భారతదేశం అనుకరణ దేశంగా రూపొందడానికిగాను అది యితర దేశాలనుండి చాల నేర్చుకోవలసి ఉన్నదని ఆయనన్నారు

"నేను అన్ని దేశాల గాలిని పీల్చి చూడ గోరుతున్నాను. అయితే నాయింటిని విడిచి ఆ గాలిలో ఎగిరిపోను" అని ఆయనన్నారు.

సాంకేతికంగానే గాక ఆధ్యాత్మికంగా కూడ భారతదేశం స్వీడన్ నుండి చాల నేర్చుకోవలసి ఉన్నదని ఆయనన్నారు

ముఖ్యమంత్రి పర్యటన

హైద్రాబాద్, జూన్ 24

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి జూలై 29 న విమానంలో బయలుదేరి మద్రాసువెళ్ళి జూలైవ తేదీన హైద్రాబాదుకు వస్తారు. ఆ పర్యటనలో ఒకరోజు తిరుపతి కొండలలో గడుపుతారు.

ప్లానింగ్‌మంత్రి శ్రీ వి.బి. రాజు జూలై 25 వ తేదీన బయలుదేరి నల్లగొండ వెళుతారు. ఎండ్లపల్లి, సూర్యాపేట, జనగాము, ములుగు, పాఖాల, నర్సంపేట, వరంగల్ లలో పర్యటించి 28 వ తేదీన హైద్రాబాద్ తిరిగి వస్తారు.

నాటేశ్వ్యాపారరాయి

గుబ్బా బుచ్చయ్యగారి
వేంకటేశం కమీషన్ ఏజంట్
టెలిఫోన్ నం. 4941
(కల్దారు రోడ్లు)
హైదరాబాద్, 24-6-56

120 శేర్ల పట్టా ఒక్కంటికి		
దొడ్డబియ్యం	52 0 0	56 0 0
సాంబర్లు కొ॥	56-8 0	60 0 0
సాంబర్లు కొ॥	65 0 0	69 0 0
సూరలు	41 0-0	45 8-0
వరంగల్ సాం॥కొ॥	70 0 0	71-0 0
కందులు పెద్దవి	46 0 0	48 12-0
కందులు చిన్నవి	42 8-0	43 0 0
మినుములు		
పెసరలు	42-0-0	42 8 0
జొన్నలు	36 0-0	43-0-0
తెల్లజొన్నలు	43-0-0	52 0-0
పచ్చజొన్నలు	41-0 0	42 8-0
మిరపకాయలు	120-0 0	150 0 0
పసుపు	46 0 0	49-0-0
పెసబ్బి		48-0-0
ఉల్లిగడ్డ కొత్తది	24-0-0	25-0 0
చింతపండు కొత్తది	28-0 0	38 0-0
తెల్లనువ్వులు	100 0-0	120 0 0
బోకస్ శక్కర (నం॥ 13)		105 8 0
పెద్దకందిపప్పు		62-0 0
చిన్నకందిపప్పు	57-0 0	60 0-0
శనగపప్పు		5 8 0
పెసరపప్పు	63 0 0	67 0 0
మినుపప్పు	90-0 0	93 0 0
లంకపిండి	50 0 0	52 0 0
ఆముదాలు		63 0 0.
12 శేర్ల మణుము		
అల్లం	1 0-0	1 8 0
యెల్లిగడ్డ	4 0 0	6 0 0
వెల్లుల్లి నూనె		17 4 0
ఆలుగడ్డ		5 4 0
40 శేర్ల మణుము		
నెయ్యి	120-0-0	135 0-0

ఈ వ్యాపారం యోగ్యులు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన నరుకలు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.



PSHG.27

"ఇన్‌ఫ్లూయెంజా"

రు లంటువ్యాధి నుండి రక్షింపబడుటకు భద్రతాచర్యగా "జిందాతిలస్మాత్" ను తడవ తడవకు వాసన చూడండి. "టి" లేక పాన్‌బీడాలో దీని కొన్నిచుక్కలు వాడుడు. గొంతు మరియు వక్షముపై జిందాతిలస్మాత్ మర్దించండి.

ఈ ప్రపంచ వ్యాప్త వ్యాధినుండి రక్షింపబడుటకు ఇట్టి సమయమున ఒక జిందా తి ల స్మా త్ ఉల్లప్పుడు మీవద్ద నుంచుకొనుట గొప్ప తనము గదా?

కావున నేడే

ఒక జిందాతిలస్మాత్ సీసాను

ఏ దుకాణము నుండి యైనను పొందునపుడు నక్లీదా? నికరమైనదా? తెలిసికొని పరీక్షించుకొనండి. నక్లీ మందు కొని అనారోగ్యము పాలు గాకండి.

Kirloskar - కిర్‌లోస్కార్ విద్యుత్ పంపింగు సెట్లు



కిర్‌లోస్కార్ పంపులు దేశమందంతటా వ్యవసాయకులు మరికర్మాగారాలలోనే ప్రముఖ్యతను చెందినవి. కారణము, అవి చాలా దృఢముగా అధిక కాలము ఉపయోగమునకు వచ్చును.

కిర్‌లోస్కార్ బ్రదర్స్ లి., కిర్‌లోస్కార్ వాడి, దక్షిణ సతారా జిల్లా.

రామ్‌ప్రసాద్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్
హిమాయత్‌నగర్, హైదరాబాద్-1.

ఓవర్సీర్స్ కోర్స్

సివిల్ ఇంజనీరింగ్‌లో జరుగు ఆంధ్ర, మద్రాస్ గవర్నమెంటు పరీక్షలకు యోగ్యతలు, అనుభవముగల ఇంజనీర్లచే సమర్థనీయముగా శిక్షణ యివ్వబడును. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి గవర్నమెంటు మరియు యితర సంస్థలందు విశేషించి పంచవర్ష ప్రణాళికల దృష్ట్యా ఉద్యోగములకు చక్కని అవకాశములు గలవు. ఎస్. ఎస్. ఎల్. సి, మెట్రిక్యులేషను ప్యాసైన అభ్యర్థులు చేర్చుకొనబడుదురు. కాలేజి 1-7-57 న ప్రారంభము, హాస్టలు వసతి కలదు. ప్రాస్పెక్టసుకు, దరఖాస్తు ఫారమునకు రు. 1/- మనియార్డరు ద్వారా "డైరెక్టరు, రామ్‌ప్రసాద్ కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్, 501 జూబిలీహిల్స్, హైదరాబాద్-4" కు పంపవలెను.

ఎ. ఎమ్. వి. ప్రసాదరావు,
బి. ఇ. ఆనర్స్, ఎ. ఎం. ఐ. ఇ. డైరెక్టరు.

రేడియో

హైద్రాబాద్

జూన్ 26, బుధవారం

411.0 మీటర్లు (730 కిలోహెర్జ్)

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), కార్యక్రమ వివరణ 7-00 తె-వా, 7.15 హరి త్యాగశంకర రామనరసింహశాస్త్రి, 7.45 క-వా, 8 00 అరి వా, 8.15 హిం-వా, 8-30 మూకశిశు భాగవతారు రాగ జపున్‌పురి, 9 00 వ్రసార సమాప్తి.

మ॥ 12 30 భజనకీర్తనావళి (భ) 12.50 మ-వా, 1 00 కన్నడ కార్యక్రమము, 1 30 వీణావాద్యము, 1.45 వీణా సంగీతము (భ), 1-50 తె-వా, 2 00 వ్రసార సమాప్తి.

సా॥ 5-30 గీతావళి (భ), 5 45 కర్ణాటక సంగీతపాఠం, 6-00 స్థానిక వార్తాకటనలు 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గాత్ర సంగీతము, 6-30 గ్రామసీమ సాంఘిక సేవ ప్రసంగము డి-సంజీవయ్య, సాంఘికసంక్షేమశాఖ మంత్రి ఆంధ్రప్రదేశ్, గీతావళి (భ) 7-00 తె-వా, 7-15 గ్రామసీమ గ్రామ ఆరోగ్యము గురించి, 7 30 సుప్రకటనలు నాకెంతో ఇష్టం: వ్యక్తిగత ప్రకటనలు ప్రసంగము (ముంబాయి నుండి రిలే), 7-45 సుగమ సంగీత్ (ఎ-భ) 8 00 'తెర తీయగ రాజా' నాటిక రచన: తిరుపురనని గోపీకంత్, 8-10 ఢిల్లీవలె, 8-50 సుగమసంగీత (ఎ-భ) 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 కె-శాంత, 10 00 హిం మూ స్థానిగానసభ (బొంబాయి నుండి రిలే), 11-00 వ్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోహెర్జ్)

ఉ॥ 6-30 సుభోదయం, 6 35 వ్రసారవిశేషాలు, 6 40 భక్తిరంజని (ఎ-భ) 7 00 తె వా, 7.15 హరిత్యాగశంకర రామనరసింహశాస్త్రి, 7-45 సంగీత శిక్షణ, 8-10 ఆం-వా, 8 15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 వాద్యసంగీతం (భ), 1 30 గీతమంజరి (భ), 1-4 హిం వా, 1-50 తె వా, 2 00 వేణువు: నిలయ విద్వాంసుడు, 2-30 ప్రసారసమాప్తి.

సా॥ 5 30 ఎ-వి-ఆర్- కృష్ణవేణమ్మ: వీణ: 6 00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము విరోషాలేమిటి? జానపదగేయం, సాంఘికసేవ, ప్రసంగము ఈపాట వినండి (భ), ముత్రిచెట్టు కి దలో కాభి రామాయణం, 7-00 తె-వా, 7 15 గ్రామస్థుల కార్యక్రమము పురాణ కాలక్షేపం, కొండూరి నరసింహం 7 30 ఈ ప్రకటనలు నాకెంతో ఇష్టం: వ్యక్తిగత ప్రకటనలు ప్రసంగము (కుద్రాస్‌నుండి రిలే) 7 45 వాద్య సంగీతం (భ), 8-00 తెరతీయగ రాదా నాటిక (హైద్రాబాద్‌నుండి రిలే) 8-30 ఢిల్లీవలె, 8-50 వాద్యసంగీతం (భ), 9 00 ఆం-వా, 9-15 హరి త్యాగశంకరరామ నరసింహశాస్త్రి, 10-00 కల్పలత శ్రోతలు కోరిన పాటలు (భ), 10.30 ప్రసారసమాప్తి

అణా రెవిన్యూ స్టాంపుల అమ్మకం

దశాంశ పద్ధతి నాణాల గురించి ఒక వివరణ

న్యూఢిల్లీ, జూన్ 24

దశాంశపద్ధతి నాణాలు అమలులోనికి వచ్చిన తరువాత అణా రెవిన్యూ స్టాంపు విలువను గురించి ప్రజలకు కొన్ని సందేహాలు కలుగుతున్నాయని తెలిసింది దస్తావేజు పత్రాలకు ఉపయోగించే రెవిన్యూస్టాంపుల విలువలు భారతస్టాంపుల చట్టం క్రింద బద్ధం చేసింది. తదనుగుణంగా అనుకూల సవరణలు జరిగేవరకూ అణా రెవిన్యూ స్టాంపువిలువ అణా లేక 6 25 నయా పైసాలు ఉంటుంది వ్యక్తిగత వ్యవహారాల విషయంలో సొమ్ము చెల్లింపుకు వ్యవహరించబడుతున్న వరకు లేదా నగదు చెల్లింపుకి కూడా పాటించబడ్డాయి అంటే కొనదల్చుకున్నవారు చెల్లించవలసిన సొమ్ము ఇన్ని అణా స్టాంపులు ఇన్ని అణాలనైనా సరే లేక అణాస్టాంపుకి 6 24 నయా పైసాల నైనా సరే ఇచ్చుకోవచ్చు: రూపాయి, నయా పైసల లెక్కలో చెల్లించవలసిన సొమ్ము మాత్రం కేంద్రప్రభుత్వ 'మార్పు బిల్లు' ప్రకారం చెల్లించాలని కేంద్రఆర్థికశాఖ ప్రకటిస్తోంది.

ఆగస్టు 15, 16 స్వాతంత్ర్య ఉత్సవాలు

భారతతొలిస్వాతంత్ర్యసంగ్రామ తత్సాంవత్సరోత్సవంగా జరుపుటకు కేరళలో ఏర్పాట్లు

త్రివేండ్రం, జూన్ 24

భారత ప్రథమ స్వాతంత్ర్య పోరాట శతాబ్ద్యుత్సవాలలో పాల్గొనుటకు బహుశా రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ ఇక్కడికి రావచ్చునని కేరళముఖ్యమంత్రి ఇ ఎమ్ ఎస్. నంబూద్రిపాద్ సూచించారు. ఆగస్టు 15,16 తేదీలలో ఈఉత్సవాలు జరుపుటకై కార్యక్రమాన్ని సిద్ధంచేయుటకు ఒక సమావేశం ఏర్పరచబడింది ఇందు రాష్ట్రముఖ్యమంత్రి చైర్‌మన్‌గా ఒక కమిటీ వేయబడింది. దీనికి రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యకర్త కార్యదర్శిగా పనిచేస్తాడు. ఈకమిటీలో అన్నరాజకీయపక్షాలు సాంస్కృతిక సంస్థలు, ట్రేడ్‌యూనియన్లు, రైతుసంఘాలు, జర్నలిస్టుల సంస్థల ప్రతినిధులు తీసుకొనబడినారు.

మూడు నేత్రాల ఆవు దూడ

గయ, జూన్ 24

శుక్రవారమున సమీపంలోగల సిమువార గ్రామంలో ఒకఆవుకు 'మూడు కండ్లు, రెండు నోరులు' గల దూడ పుట్టింది. గ్రామస్థులు వేలాదిగావచ్చి ఆ వింత దూడనుచూసి పోతున్నారు శివునికే మూడో నేత్రంఉందని విశ్వసించే ఆయన కోరినప్పుడే అది తెరువబడుతుందని ఈ మూడు నేత్రాలదూడపుట్టడంకూడ అలాంటి కీడు కేనని గ్రామస్థులు భావిస్తున్నారు.

బ్రిటిష్ విమాన ప్రదర్శన

ఫారన్ బరోవద్ద సెప్టెంబరు నెలలో

లండన్, జూన్ 24

హాంప్‌షైర్‌లో ఫారన్‌బరో వద్ద ఈ సంవత్సరం సెప్టెంబరు మొదటి వారంలో జరుగనున్న బ్రిటన్ వార్షిక విమాన ప్రదర్శనను గూర్చి బ్రిటిష్ విమాన నిర్మాణదార్ల సంస్థ ఒక ప్రకటన చేస్తూ, సుమారు 350 సంస్థలు తమ సామగ్రులను ప్రదర్శించుకోవటానికై, ప్రదర్శనా మందిరంలో స్థలాన్ని కేటాయించుకొన్నాయని వివరించింది. గత సంవత్సరపు ప్రదర్శనలో మొత్తం 338 సంస్థలు పాల్గొన్నాయి. ఈ సంవత్సరపు సామగ్రుల ప్రదర్శనలో స్వయం చోదిత అస్త్రాలు అమితప్రముఖంగా ఉండవచ్చునని అనుకొంటున్నారు. ఈ రంగంలో ఇప్పటివరకు వచ్చిన విజయాలను గురించి ప్రజలకు ఒక అభిప్రాయం ఏర్పడేట్లుగా చూపించటానికి, ప్రభుత్వం నుంచి అనుమతి రాగలదని విమాన నిర్మాణ పరిశ్రమ ఆశిస్తున్నది.

క్రొత్త యు.పి ఎస్.సి. సభ్యుడు

న్యూఢిల్లీ, జూన్ 24

శ్రీ ఎస్-హెచ్- జహీరీ, ఐ. సి-ఎస్ను జూన్ 1వ తేదీనుంచి యూనియన్ పబ్లిక్‌సర్వీస్ కమీషన్ సభ్యుడుగా రాష్ట్రపతి నియమించారని అధికార రీత్యా ప్రకటించబడింది.

లివర్‌పూల్‌లో భారతీయ విద్యార్థి సంఘం

లివర్‌పూల్ జూన్ 24

లివర్‌పూల్‌లో విద్యాభ్యాసం చేస్తున్న భారతీయులు కలసి లివర్‌పూల్ భారతీయ విద్యార్థిసంఘాన్ని నెలకొల్పారు. దీనికి అధ్యక్షుడుగా డా॥ జె ఐ- సింగ్, ఉపాధ్యక్షుడుగా బి-ఆర్- ప్రసాద్, కార్యదర్శిగా కె-ఆర్- గుహ, కోశాధికారిగా ఎ.ఎన్-ప్రసాద్, కార్యవర్గసభ్యులుగా డా॥ ఎ-కె- బోస్, పి-హెచ్- బిపేలాలు ఉన్నారు.

రాగి, బంగారం గనులు

న్యూఢిల్లీ, జూన్ 24

బొంబాయి రాష్ట్రంలో నాగపూర్ జిల్లాలో కొలారీ ప్రాంతంలో కోబాల్ట్, రాగి, బంగారం, ఇనుము అంటిమొని ఖనిజాలు లభించగలవని భారత భూగర్భశాఖ జరిపిన పరిశోధనల వలన తెలియవచ్చింది.

బ్రిటన్‌లో బొగ్గు ఉత్పత్తి

జాతీయీకరణ తర్వాత 17 శాతం పెరుగుదల

లండన్, జూన్ 24

బ్రిటన్ బొగ్గు గని కార్మికులు కష్టము మెరుగైన పరిస్థితుల క్రింద ఎక్కువ సామర్థ్యంతో పని చేస్తున్నారనీ, ఇదివరకటికంటే అధిక వేతనాలను పొందుతున్నారనీ, జాతీయమైన తర్వాత ఈ పరిశ్రమ ఉత్పత్తిని నూటికి 17 వంతులు పెంచారనీ, బ్రిటన్ ఇంధన శాఖ మంత్రి లార్డు మిల్స్‌గారు గత వారం పార్లమెంటులో చెప్పారు మంత్రిగారు పార్లమెంటుకు సమర్పించిన జాతీయ బొగ్గు మండలి 1956 వార్షిక నివేదికలో పై విషయాలు వివరించబడినవి సాయి బ్రిటన్‌లో బొగ్గు ఉత్పత్తి, ఆ పరిశ్రమ జాతీయం చేయబడిన మొదటి సంవత్సరమైన 1947 లో 196,500,000 టన్నులుండగా 1956 లో 222,000,000 టన్నులున్నది. ఈ కాలంలో వయోజనులైన కార్మికుల వారము పతినం 8 పౌ, 16 పి,లనుండి 16 పౌ. లకు పెరిగింది. 1956 నాటికి బొగ్గు గని పరిశ్రమలో పని చేస్తున్న కార్మికుల సంఖ్య మొత్తం 7,03,000 ఉన్నది ఇది ఇట్లా ఉండగా గనులలో పని చేసే కార్మికులకు, ఇదివరకటికంటే ఇప్పుడు అధిక నదుపాయాలు కల్పించబడుతున్నాయి. ఈ సందర్భంలో ఇప్పటికి 16 మిలియన్ పౌండ్లకు పైగా ఖర్చు జరిగింది. గని త్రివ్వకంలో ఇప్పుడు, బాగా సుక్షితమైన అనేక కొత్త పద్ధతులు ప్రవేశపెట్టబడుతున్నాయి.

జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

హంగరీ సమస్య పరిశీలనకు జరగాలని అమెరికా సూచన

వాషింగ్టన్, జూన్ 24

హంగరీ పరిస్థితిపై విశ్వరాజ్య సమితి సత్వర పరిశీలనను కైకొనవలసి ఉన్నదని అమెరికా సెనేటర్ మిక్ మాన్స్ ఫీల్డు (డెమొక్రాట్) నేడిక్కడ అన్నాడు.

సమితి ప్రత్యేక కమిటీ హంగరీ సంఘటనలపై సమర్పించిన నివేదికను పరిశీలించడానికి జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాన్ని జరపాలని కోరేటట్లు అమెరికా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఒక తీర్మానాన్ని మంగళవారంనాడు సెనేట్ విదేశాంగ వ్యవహారాల కమిటీ ఆమోదించవచ్చునని సెనేటర్ మాన్స్ ఫీల్డు అన్నాడు.

ఆ తీర్మానాన్ని సెనేటర్ విలియం నోలండ్ (రిపబ్లికన్), సెనేటర్ పాల్ డగ్లస్ (డెమొక్రాట్) ప్రతిపాదిస్తారు.

6 వ మహత్తర వారము
శ్రీ ధనశాయ్ ఫిలిమ్స్
బాబీ
(తెలుగు)
చిత్ర
సికింద్రాబాదు
త్రిష్ణ రహత్
హైదరాబాద్
చౌదరి
వరంగల్.
నేషనల్ అర్ పిక్చర్స్ రిలీజ్.
Cinema

సిలోన్ ప్రధాని హాజరుకాని కారణం

తమిళులు అశాంతిని తెచ్చే ప్రమాదం ఉండటమేనని న్యాయ మంత్రి వివరణ

లండన్, జూన్ 24

కామన్వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశంలోపాల్గొనడానికి లండన్ వచ్చిన సిలోన్ న్యాయ శాఖా మంత్రి డబ్ల్యూ హెచ్ డి. పీల్వ విలేఖరులతో ముచ్చటిస్తూ సిలోన్‌లోని అశాంతి పరిస్థితుల కారణంగా ప్రధాని బండారు నాయకే ఈ సమావేశానికి హాజరయ్యే నిమిత్తం లండన్ రాలేదని అన్నారు.

ప్రస్తుతం సిలోన్‌లో ఏకైక అధికార భాషగా గుర్తించబడిన సింహళ భాష పట్ల సరిసుమారుగా 10 లక్షల మంది తమిళ వ్యక్తులకోసం మాన్యమివ్వాలని ప్రారంభించేటట్లున్నారని ఆయన అన్నారు.

ఈ సమస్య సుహృద్భావ వాతావరణంలో పరిష్కారం కావలదని తాను ఆశిస్తున్నట్లు న్యాయ మంత్రి అన్నారు హైడ్రోజన్ బాంబులు ఉపయోగించబడగల యుద్ధం జరగరాదని తన దేశం వాంఛిస్తున్నందున హైడ్రోజన్ మరియు అటం బాంబులకు సంబంధించిన చర్చలలో తాను పాల్గొనగలనని ఆయనన్నారు.

మధ్యప్రదేశ్‌లో ఎన్నికల పిటీషన్లు

ముఖ్యమంత్రి, తదితరుల ఎన్నికను ప్రశ్నిస్తూ

ఇందోరు, జూన్ 24

మధ్యప్రదేశ్ ముఖ్య మంత్రి కె. ఎన్. కట్జూ వాణిజ్య పరిశ్రమల మంత్రి (తాఖత్‌ముల్‌జైన్, ఉపమంత్రి మౌలానా తర్జిను షిఖల ఎన్నిక నక్రమమయినది కాదని ఎన్నికల కమిషన్‌కు పిటీషన్‌ను పెట్టుకోబడినవి.

ఈ కాంగ్రెసు అభ్యర్థులకు తోడ్పడటానికై మధ్యభారత్ ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కన్నయ్యలాల్ ఖాడీవాలా నలుగురు సభ్యుల కమిటీని ఒకదానిని నియమించాడు- కాంగ్రెసు అభ్యర్థుల తరపున ఎ. కె. భట్లే వాదిస్తాడు.

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా
ఆహార, వ్యవసాయశాఖ
మంత్రాంగము.
(ఆహారశాఖ)
టెండరు నోటీసు నె.
ST. 1/33798/57- G.

1957 సం॥ ఆగస్టు 1 వ తేదీ నుండి ఒక సంవత్సరము వరకు హైదరాబాద్ సెంట్రల్ స్టోరేజ్ గోడౌనుల యందు ఆహారధాన్యములు, పిండి, పంచదార, ఎరువులు, మరియు ఇతర సరకులను రవాణాచేయుటకు కంటాక్టర్లను మరియు కూలీలను నియమించుటకుగాను సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు రీజినల్ డైరెక్టర్, (ఫుడ్) సదరన్‌రీజియన్, మంగళవిలాస్, 20, లజ్, ఎవెన్యూ మైలాపూర్, మద్రాస్-4 వారి కార్యాలయమునకు, నియమిత టెండరుఫారముమీద 8-7-1957 తేదీ సా॥ 4-0 గంటలకు అందునట్లు పంపవలెను నియమిత టెండరు ఫారములు రు. 5/- నగదు చెల్లించిన పై వారికార్యాలయము నుండి పొందగలరు. ఈ పైకము వాపసుయివ్వబడదు. మరియు టెండరుఫారము వేలాకనిపేర మార్చుటకు వీలులేదు. పైకము చెల్లించిన రసీదును టెండరుఫారమునకు జతపరచి పంపవలెను లేనియెడల అట్టిటెండరు విచారింపబడదు,

DA-483 (8).

సవరణ

వరంగల్లులోని పాలీ టెక్నిక్ భవనం విషయంలో ప్రకటించబడిన టెండరు నోటీసులో ఈ క్రింది సవరణలు గమనించవలెను.

1. డిపార్టుమెంటువారు సప్లయిచేసే ఉక్కు- ఖరీదు కాక కంట్రాక్టు మొత్తం రూ. 4.69 లక్షలు.
2. పూర్తి చేయవలసిన గడువు - మార్క్ అవుట్ జరిగిన తేదీ నుండి 18 నెలలు.
3. టెండర్లు స్వీకరించుటకు చివరి రోజు 29-6-57.

(సం) పై. నాగేశ్వరరావు.
ఎక్జిక్యూటివ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. ఆర్ అండ్ బి. వరంగల్లు

16 వ మహత్తర వారము.
గురుదత్ వారి "ప్యాస"
తారలు: గురుదత్, మాలాసిన్హా, జానీవాకర్, రహమాన్, మరియు వహీదా రెహమాన్.
దర్శకత్వం: గురుదత్ సంగీతం: ఎస్. డి. బర్మన్
జమ్ ఖుద్ హైద్రాబాదు, అజంతా సికింద్రాబాదు.
మరియు లక్ష్మి నాందేడ్.
పిక్చర్ ప్యాలెస్ - నిజామాబాద్.
Trupix రూపమ్ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
అన్నపూర్ణ వారి
"దొంగరాముడు" [తెలుగు]
సాగర్ టాకీస్ హైద్రాబాదు.
(Trupix) ఆల్ ఇండియా ఫిలిమ్ కార్పొరేషన్ విడుదల.

14 వ మహత్తర వారము.
అంజలి పిక్చర్స్
సువర్ణసుందరి
(తెలుగు)
తారాగణం:- అంజలి, నాగేశ్వరరావు, రాజసులోచన, రేలంగి, గిరిజ, సూర్యకళ, గుమ్మడి.
కమల్ హైద్రాబాదు. రాజేశ్వర్ సికింద్రాబాదు.
మరియు రాజరాజేశ్వరి- వరంగల్.
ప్రభాత్- నిజామాబాదు. హనుమాన్-, రాయ్‌చూరు,
ప్రభాత్- ఖమ్మం.
Trupix ఫ్రమియా రిలీజ్.

ప్రకటన

మా వద్ద పుస్తకములు, కరపత్రములు, పెండ్లి పత్రికలు మొదలైన అన్ని రకముల అచ్చు పనులు శుభ్రముగా, అందముగా సరసమైన ధరలకు చేయబడి, వాయిదా ప్రకారము యివ్వబడును. బ్లాకు ప్రింటింగు కూడ చేయబడును.

మేనేజరు
గోలకొండ పత్రిక.

అమ్మకమునకు

మా వద్ద అరటన్ను వరకు తూకము చేయగల సెకండ్‌హ్యాండు అవరీవేయింగు మెషిన్ బట్లతోసహా అమ్మకమునకున్నది. వెల సొంతముగా పరిష్కరించుకొనవచ్చును.

మేనేజరు
గోలకొండ పత్రిక.

టి రాత్రి నేటి రాత్రి
ఎస్.పి. పిక్చర్స్ షేరూ


తా॥ నళినీజయవంత్, జాగీర్దార్, ఓంప్రకాశ్. మదన్‌పూరి,
దర్శకత్వం; శక్తిసామంత్.
సంగీతము: మదన్‌మోహన్.
ఎబర్టి హైద్రాబాదు. రాయల్ హైద్రాబాదు.
శ్రీరామ్ పిక్చర్స్ విడుదల.
(Trupix)

ఆంధ్రలో సహకార ఉద్యమ ప్రగతి

1957 మే ఆఖరువరకు 6320 ప్రాథమిక సహకార సంఘాల స్థాపన

హైదరాబాద్, జూన్ 24

ఆంధ్ర ప్రాంతానికి 1956-57 సంవత్సరానికి సహకార శాఖ సిద్ధం చేసిన కార్యక్రమం 90 పెద్దసైజు సొసైటీలు మరియు 20 బ్యాంకులు ఏర్పాటు చేయడం చిన్న సొసైటీల సంస్కరించడంద్వారా 60 శాతము గ్రామాలకు 28 శాతము గ్రామీణులకు సహకార సంఘముల వల్ల ప్రయోజనాలు కలిగించుటకు ఉద్దేశింప బడినది. ఈ కార్యక్రమం క్రింద స్వల్పకాలపు అప్పులు రు. 536 లక్షలు, దీర్ఘకాలపు అప్పులు రు. 50 లక్షలు వ్యవసాయదారులకు ఇవ్వబడగలవు.

ఈస్కీమును అమలు పరచుటకయి అదనపు ఉద్యోగుల పెట్టుకొనడానికి పెద్ద సైజు సొసైటీలకు మేనేజర్ల బ్యాంకులకు సబ్సిడీల ఇచ్చుటకు పూర్తి కాలపు సూపర్ వైజర్లను మేనేజర్లను సెక్రెటరీలను పెట్టుకొనడానికి రు. 208 లక్షల ఖర్చుకు ప్రతిపాదింపబడినది. ప్రభుత్వం ఈస్కీమును 1956 సెప్టెంబర్ ఆఖరులో అంగీకరించినది. అప్పటినుండి ఇది అమలులోనికి లేబడి 90 పెద్దసైజు సొసైటీలు 20 గ్రామీణ బ్యాంకుల ఏర్పాటుకు చర్యలు తీసుకొనబడినవి. ఈ స్కీమును ప్రభుత్వం చాలా ఆలస్యంగా మంజూరు చేయడంవల్ల 1956 ఆఖరు వరకు 56 పెద్ద సొసైటీలు మాత్రమే ఏర్పరచబడినవి. మిగతా 84 సొసైటీల స్థాపనకు ఏర్పాటు చేయబడినవి. ఇవి కాక రాష్ట్రపు మూడు పైలెట్ ప్రాజెక్టు ప్రాంతాలలో అదనంగా 87 పెద్దసైజు సొసైటీలు ఏర్పరచబడినవి. ఇవి కాక 1957 మే ఆఖరులోగా 60 సొసైటీలు వేరే ఏర్పరచబడినాయి. గత సంవత్సరం ఆఖరులో పెద్దసైజు సొసైటీలు ఏర్పరచ బడినందున వీనిలో శిక్షణ పొందిన కార్యదర్శులు మేనేజర్లపెట్టుకొనడం సాధ్యం కాలేదు. ఇప్పుడు మేనేజీరియల్ స్టాఫ్‌ను నియమించుకొనుటకు ఏర్పాట్లు పూర్తి అయినవి. పెద్దసైజు సొసైటీలకు కేంద్ర సహకార బ్యాంకులకు షేర్లమూలధనంగా తోడ్పడుటకయి 35.50 లక్షల అప్పు ఇవ్వవలసినదిగా రిజర్వు బ్యాంకు ఇండియా కోరబడినది. నిర్ణయింపబడిన దానికన్నా మరిమూడు గ్రామీణ బ్యాంకులు అధికంగా ఏర్పరచబడినవి. ఈ బ్యాంకులలో పదకొండింటికి డిపార్టుమెంటల్ సీనియర్ ఇనస్పెక్టర్లు నియమింపబడినారు.

ఈ సమీక్షాకాలంలో 292 కొత్తచిన్న సహకార సంఘాలు ఏర్పరచబడినవి. వీని వల్ల 66.7 శాతము గ్రామాలు 20 శాతము గ్రామీణ ప్రజలాభము పొందుచున్నవి. నిర్ణయించబడిన స్వల్ప కాల అప్పు రు 593 లక్షలు మరియు దీర్ఘకాల అప్పు రు. 50 లక్షలకన్నా స్వల్పకాలిక అప్పులుగా రు. 558 48 లక్షలు దీర్ఘకాలిక అప్పులుగా రు. 84.94 లక్షలు ఇవ్వబడినవి. 1957 మే ఆఖరువరకు 6320 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు కలవు. ఇందు 189 పెద్దసైజు సొసైటీలు మరియు గ్రామీణ బ్యాంకులు. ఇవి 70 శాతము గ్రామాలను 27 శాతము గ్రామీణ కుటుంబాలకు ప్రయోజనాల కల్గిస్తున్నాయి.

ఈ స్కీము అమలు సందర్భంగా రెండు క్రొత్త డిప్యూటీ రిజిస్ట్రార్ల సర్కిళ్లు ఏర్పరచబడినవి. కేంద్ర సహకార బ్యాంకులకయి అదనంగా 50 సూపర్ వైజర్లు మరికొంతమంది ఉద్యోగులు నియమింపబడినారు. ఈ స్కీము అలస్యంగా చేపట్టబడినందున బడ్జెటులో కేటాయింపబడిన రు. 208 లక్షలకు మారుగా రు. 0.32 లక్షలు ఖర్చు చేయబడినవి.

చౌకధరల దుకాణాలు

శ్రీ అమలోక్‌రాం సూచనలు

హైదరాబాద్, జూన్ 23

చౌకధరల దుకాణముల ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ అమలోక్‌రామ్ నేడొక ప్రకటనలో జంట నగరములలో నూరుకు పైగా చౌకధరల దుకాణములు ప్రభుత్వము తెరువ నిశ్చయించినందుకు అభినందించారు.

ఆయన యూనియన్‌కు చాలకాలమునుండి కోరుతున్నట్లు సబ్సిడీ రేటుకు ఆ దుకాణములకు బియ్యము సరఫరా అగునో లేదో స్పష్టముగా లేదని కూడా పేర్కొన్నారు.

ఆయన ఫుడ్ రిలీఫ్ అసోసియేషన్‌పై పత్రికల్లో పలు విమర్శలు వస్తున్నాయని కాబట్టి అసోసియేషన్ తరఫున నడుపబడే దుకాణాలన్నీ కార్పొరేషన్ వశం చేసుకోవాలనీ కూడా కోరారు. ప్రభుత్వము ధాన్య వ్యాపారం లో బ్లాకుమార్కెటును నిర్మూలించాలని ఆయన అభ్యర్థించారు.

దక్కన్ బ్లూస్ క్రికెట్ క్లబ్

హైదరాబాద్, జూన్ 24

ఫతేమైదాన్‌లో జులై 1 వ తేదీ సోమవారం నుండి దక్కన్‌బ్లూస్ క్రికెట్‌క్లబ్ ప్రాక్టీసును మొదలుపెట్టగలరు. ఈ క్లబ్‌లో చేరదలచినవారు ఫతేమైదాన్ వద్ద సెలవు రోజుల్లో తప్ప ఇతర దినాలలో సాయంత్రం 4 నుండి 6 గంటలలోగా కార్యదర్శిని కలువవచ్చును.

ఆంధ్ర,తెలంగాణలలోని గుమాస్తాల చట్టాలు

సమన్వయ పరచబడాలని విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 24

దుకాణాలలో పని చేసే గుమాస్తాలకు సంబంధించిన చట్టానికి సవరణను తొందరగా రాష్ట్రప్రభుత్వం రూపొందించాలని ఆంధ్రప్రదేశ్ షాప్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వాసుదేవ ఒక ప్రకటనలో కోరుతున్నారు.

ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడి సుమారు తొమ్మిది మాసాలు అయినా ఇంతవరకు రాష్ట్రప్రభుత్వం దుకాణాలలో పనిచేసే వర్తక గుమాస్తాల చట్టముపై ఏలాంటి సవరణ చేయలేదు. ఒకేరాష్ట్రంలో రెండుచట్టాలు అమలు జరగజాలవు. ఆంధ్రలో మదరాసు వర్తక చట్టం మరియు తెలంగాణలో హైదరాబాద్ వర్తక చట్టం అమలు జరుగుచున్నవి.

కావలెను

తెలుగు కంపాజిటర్లు కావలెను.

వెంటనే క్రింది వారికి దరఖాస్తు పంపించాలి.

మేనేజరు వీర్‌మిలాప్ ప్రెస్

మెహదీపట్నం రోడ్, హైదరాబాద్.

గోలకొండ పత్రిక

చందా రేట్లు

సంవత్సరమునకు	రు. 27/-
అర్ధ సవంత్సరము	రు. 14/-
మూడు నెలలకు	రు. 7/-
ఒక పత్రిక వెల	7 నయా పైసలు

మూడు నెలలకు తక్కువకాలమునకు చందా తీసికొనబడదు.

మేనేజరు

గోలకొండ పత్రిక.

Edited Printed & Published by N. Narottam Reddy M.A For the Golkonda Patrika Ltd at the Golkonda Press Hyderabad

ఇండియా ఆఫ్గనిస్థాన్‌ల మధ్య వాణిజ్యం

తొలి సంవత్సరంలో రు. 2.35 కోట్ల వ్యాపారానికి అనుమతి

న్యూఢిల్లీ, జూన్ 23

ఇండియా, ఆఫ్గనిస్థాన్‌ల మధ్య వాణిజ్యాన్ని అభివృద్ధి చేయడానికి అవసరమైన ఏర్పాట్లు చేయడానికి ఉభయదేశాల ప్రతినిధులు అంగీకరించిన అనంతరం కేంద్రవాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వశాఖ చేసిన పత్రికా ప్రకటనలో ఇలా తెలుపబడినది;-

ఈ రెండుదేశాలు 1952 లో చేసుకున్న మిత్రత్వ, వాణిజ్య సంధిలోని 15వ అధ్యాయం మేరకు వాణిజ్య రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి, ఆఫ్గనిస్థాన్‌లోని నమోదు చేయబడిన వ్యాపారులు, భారతదేశంలోని ప్రభుత్వ ఆమోదం పొందిన వ్యాపారులకు మొదటి సంవత్సరంలో 2.35 కోట్ల రూపాయల విలువగల పచ్చిపళ్లు,ఎండుపళ్లు, ఇంగువ ఎగుమతి చేయడానికి అంగీకరించబడింది. భారతదేశంనుంచి నూలు వస్త్రాలు, తేయాకు, బీడీలు, పొగాకు, ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాలు, జనపనార వస్తువులు, తోలు, తోలు వస్తువులు, పాదరక్షలు, ఫిల్ములు, భవన నిర్మాణ పరికరాలు, రబ్బరువస్తువులు, సైకిళ్లు, మోటారు సైకిళ్లు, కాగితం, స్టేషనరీ వస్తువులు పంచదార భారతదేశం నుంచి దిగుమతి చేసుకోడానికి ఆఫ్గన్ ప్రభుత్వం సౌకర్యాలను కల్పిస్తుంది.

వైమానిక దళ సిబ్బంది వైద్య కళాశాల

బెంగుళూరులో స్థాపన

న్యూఢిల్లీ, జూన్ 24

భారత ప్రభుత్వం బెంగుళూరులో వైమానికశాఖ ఉద్యోగులకు ఒక వైద్య కళాశాలను నెలకొల్పింది. వైమానిక దళానికి చెందిన వైద్య ఉద్యోగులకు, చోదకులు, నావిగేటర్లు, వైద్యశాఖకు చెందిన వైమానిక సిబ్బందికి ఇందులో వేర్వేరు తరగతులు నిర్వహించబడతాయి. ప్రారంభంలో వైమానికదళ వైద్యఉద్యోగులకు 12 వారాలకోర్సు ప్రారంభించబడుతుంది. చోదకులకు, నావిగేటర్లకు, నర్సులకు ఒక ప్రత్యేక కోర్సు నిర్వహించబడుతుంది.

బెంగుళూరులోని హిందుస్థాన్ విమాన నిర్మాణసంస్థ ఆవరణలో ఈ స్కూలు నెలకొల్పబడింది. అనుభవశాలియైన వైమానికదళ వైద్యఉద్యోగిదీనికి అధిపత్యం వహిస్తారు. రక్షణ వైజ్ఞానిక సంస్థ సహకారంతో దైనందిన వైద్య సమస్యలను కూడా ఈ సంస్థ పరిశీలిస్తుంది.

క్రొత్తరకం విమానాలు వాడుకలోకి రావడం, ఎక్కువ ఎత్తుగా ప్రయాణాలు చేయడంవల్ల వైమానిక సిబ్బందికి వైద్యశాస్త్రం అత్యవసరమైనది. ఈ సంస్థను నెలకొల్పడం వల్ల ఆ లోటు తీరగలదు. భారతదేశంలో యిట్టి శిక్షణ సౌకర్యాలు లేనప్పుడు వైమానిక దళ వైద్య ఉద్యోగులు విదేశాలకు వెళ్ళేవారు.

వ్యాపార ఒప్పందం

భారత, యుగోస్లావ్ దేశాలమధ్య

న్యూఢిల్లీ, జూన్ 22

భారత, యుగోస్లావ్ దేశాల వ్యాపార బడంబడిక కాలపరిమితి 1957 డిసెంబరు 31 వరకూ పొడిగించబడింది. ఈ విషయమై యీవారాన్ న్యూఢిల్లీలో కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ కె. బి. లాల్ ఇండియాలోని యుగోస్లావ్ అసాధారణ రాయబారి, బోగ్టన్ కోలిస్టాలమధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగాయి. ఈ ఒప్పందంపై మొట్టమొదటగా 1956 మార్చి 31 వ తేదీన సంతకాలు జరిగాయి. ఆ ఒప్పందంలో ఇప్పుడు కొన్ని సవరణలు చేయబడ్డాయి.

బ్రిటన్‌లో భారత పబ్లిసిటీఅధికారి పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 24

కామన్వెల్తు వ్యవహారాల శాఖ, వలస శాఖల అతిథులుగా బ్రిటన్‌లో ఒక పక్షం రోజుల పర్యటనయందు పాల్గొంటున్న ఆరుగురు దూర దేశ పబ్లిసిటి అధికార్లలో మధ్యప్రదేశ్ ప్రభుత్వంలోని డెప్యూటీ పబ్లిసిటీ డైరెక్టరు హెచ్. తివారీ అనే ఆయన కూడ ఉన్నారు. కామన్వెల్తు వలస సమాచార శాఖోద్యోగుల కొరకై, బ్రిటన్ కేంద్ర సమాచార కార్యాలయం జరిపిన శిక్షణ తరగతి ముగిసిన వెంటనే జూన్ 8 న ఈ పర్యటన ప్రారంభమయింది. ఈ దూరదేశ అధికార్లు బ్రిటన్‌లోని రమణీయ ప్రాంతాలను సందర్శించటంతో బాటు, వివిధ ప్రాంతాలందుగల పారిశ్రామిక సంస్థలను, సాంకేతిక సంస్థలను, నౌకా నిర్మాణాగ్రయాలను, జల విద్యుచ్ఛక్తి కేంద్రాలను సందర్శిస్తారు. జూన్ 12న కాక్టెల్ హాల్ వద్దగల అణు విద్యుచ్ఛక్తి కేంద్రాన్ని సందర్శిస్తారు.

బొగ్గుధరల హెచ్చింపు ఏ మాత్రం కూడదు

బొగ్గుధర సవరింపు కమిటీకి కార్మిక ప్రతినిధుల నివేదన

కొత్తగూడెం, జూన్ 24

కేంద్రప్రభుత్వ ఇనుము ఉక్కు మంత్రాంగ కార్యదర్శి ఎస్. భూతలింగం అధ్యక్షతన భారత ప్రభుత్వం నియమించిన బొగ్గుధరల సవరణ కమిటీని అఖిలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ హింద్ మజ్దూర్ సభ యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రతినిధులు కలసి బొగ్గుధరల సవరించుటకు తమ ప్రాతికూల్యాన్ని స్పష్టం చేశారు.

1956 లో ప్రభుత్వం టన్ను ఒక్కంటికి సగటున హెచ్చించిన మూడు రూపాయలవల్లనే కాలరీ యజమానులకు మంచి లాభాలు వచ్చినవని బొగ్గుధరల ఇంకా హెచ్చించక ప్రభుత్వం తగ్గింపవలసి ఉన్నదని కోరారు ఈ కార్మిక ప్రతినిధులు. కార్మికుల వేతనాల హెచ్చింపువల్ల ఉత్పత్తి వ్యయం పెరిగినదని ఈనష్టాన్ని పూడ్చుటకు బొగ్గుధరను హెచ్చించాలన్న యజమానుల వాదనను వ్యతిరేకిస్తూ కార్మిక ప్రతినిధులు వేతనాల హెచ్చింపుసామూదాయకంగా40శాతం జరిగిందన్న లోవర్ ట్రిబ్యూనల్ తప్పుడు అంచనాపై 1956 లో ప్రభుత్వం టన్ను ఒక్కంటికి 8 రూపాయల పెంచినదని వాస్తవంలో వేతనాల హెచ్చింపు 20 నుండి 25 శాతము మాత్రమే జరిగినా బొగ్గుధర మాత్రం 40 శాతము పెంచబడినదని తెలిపారు.

లేబర్ అప్పిలేట్ ట్రిబ్యూనల్ తీర్పును అమలు జరుపకుండా గనుల యజమానులు సుప్రీంకోర్టుకు వెళ్లారు. అందువల్ల కార్మిక వ్యయం 1956లో వలెనే ఉన్నది కాని హెచ్చలేదు. సుప్రీంకోర్టు లేబర్ అప్పిలేట్ ట్రిబ్యూనల్ నిర్ణయాన్ని యథాతథంగా అంగీకరించిన బొగ్గుధర పెంచవలసిన అవసరంలేదు అని వాదించారు వీరు. లాభాలు ఎక్కువ వస్తున్నాయని ఇప్పటికే గనుల తుడిచేత చేస్తున్నారని ఇంకా పెంచిన దేశపు బొగ్గుసంపద పూర్తిగా కొద్ది సంవత్సరాలలో ఖాళీ కాగలదన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు.

రెండవ ప్రణాళికా కాలపు గరిష్ఠ ప్రమాణాన్ని బొగ్గు ఉత్పత్తిలో అందుకొనడానికి ప్రైవేటు యజమానులకు ఎట్టి ప్రోత్సాహం ఇవ్వాలని అడుగగా అట్టి అవసరం ఏమీలేదని కార్మిక ప్రతినిధులు అభిప్రాయపడినారు. బొగ్గు పరిశ్రమ యొక్క వివిధ సమస్యలకు పరిష్కారమార్గం దీనిని జాతీయం చేయడమేనని అన్నారు.

నూనెశుద్ధికర్మాగార సమస్య

చర్యాసంఘంచే ఆక్షేపణదినం నిర్వహణ

గౌహతి, జూన్ 23

నూనె శుద్ధికర్మాగారాన్ని అస్సాం రాష్ట్రానికి వెలుపల స్థాపించుటకు కేంద్రం శాస్త్రీయ నిర్ణయాన్ని తీసుకొన్నందుకు ఆక్షేపణ సూచకంగా నిన్న ఆయిల్ రిఫైనరీ దినము జరుపబడినది. అన్ని వామపక్షాలతో ఏర్పరచబడిన ఆయిల్ రిఫైనరీ చర్యా కమిటి ఈదినమును ఆచరించినది.

ఈసందర్భంలో ఏర్పరచబడిన బహిరంగ సభలో నూనె శుద్ధికర్మాగారాన్ని కేంద్రంమరో చోటస్థాపింపదలచినందుకు ఆక్షేపణసూచకంగారాష్ట్ర మంత్రివర్గం రాజీనామాఇవ్వాలంటూ ఒక తీర్మానం చేయబడినది. అస్సాం రాష్ట్రంలోనే ఈకర్మాగార స్థాపనకు ప్రభుత్వం కృషిచేయాలని కోరబడినది. జూన్ 28 న అఖిల అస్సాం కన్వెన్షన్‌ను జరిపిచర్యాకమిటీతాము ముందు అవలంబించవలసినవిధానాన్ని నిర్ణయించుకొంటుంది.

ఎడమచేతిపై విఫల ప్రేమికునికి విరక్తి

ఢిల్లీ, జూన్ 24

తెలివార ప్రాంతంలోని ఒక యువకుడు ఆదివారం నాడు తన ఎడమ చేతిని గొడ్డలితో తెగవేయబోతుండగా పోలీసులు పట్టుకొన్నారు.

తన ప్రేయసి ఒకసారి తన ఎడమ చేతిని పట్టుకొని ఎన్నడూ దాన్ని విడువనని వాగ్దానం చేసిందనీ, ఆమెయే యిప్పుడు మరొకని పెండ్లి చేసుకోబోతున్నదనీ అతడు పోలీసులకు చెప్పాడు. తన ప్రేయసిని జ్ఞాపకానికి తేగల ఆ చేతిని యిక చూడగోరడం లేదనీ, ప్రాణంపోయినా లెక్కచేయక దాన్ని తొలగించి వేయగోరుతున్నాననీ అతడు వివరించాడు.

(హెచ్. ఎస్.)

వెయ్యి రూపాయల బహుమతి

రైల్వే సైనికునకు ప్రదానం

కలకత్తా, జూన్ 24

ప్రాణాలకు కూడా వెరవకుండా అద్భుత ధైర్యసాహసాలతో విధేయతతో రైల్వే సొమ్మును కాపాడినందుకుగాను రైల్వే రక్షక దళానికి చెందిన సైనిక్ శ్రీ అమిత్‌సింగ్‌కు 1000 రూపాయల బహుమానం ఇస్తున్నామని, తూర్పు రైల్వే జనరల్ మేనేజర్ ప్రకటించారు.

అది ఫిబ్రవరి 28 రాత్రి. దమ్‌దమ్ జంక్షన్‌లో శ్రీ అమిత్‌సింగ్ కాపలా కాస్తున్నాడు. ఇంతలో అతడు, ఒక సరకు వాగన్ నుంచి కొందరు దొంగలు, సరకులు దింపుకుంటున్నట్లు చూశాడు. వెంటనే వారిని తరమబోయాడు. కానీ అతడు ఒక్కడే ఉన్నాడు. దొంగలు పలువురున్నారు. పైగా వారి చేతుల్లో మారణాయుధాలు మెరుస్తున్నాయి. ఒక్కుమ్మడిగా అమిత్‌సింగ్‌మీద పడ్డారు. తాను ఒక్కడే అయినా బెదిరి పోకుండా నిలచి వారిని ఎదుర్కొన్నాడు. ఆ దుర్మార్గులు అతనిమీదపడి ఒళ్లంతా పొడిచేశారు. తెక్క లేనన్ని కత్తిగాయాలతో, స్పృహతప్పిన పరిస్థితిలో అమిత్‌సింగ్‌ని సిల్దా బి.ఆర్. సింగ్ ఆస్పత్రిలో చేర్చారు. అప్పటికీ అతని ధైర్యం కుంటుపడలేదు. అంత ధైర్యంతోనూ, పట్టుదలతోనూ, కొన్ని రోజులపాటు మృత్యువుతో హోరాహోరి పోరాడాడు.

రైల్వేవారం కడపటి రోజున, రైల్వే మంత్రి, మాట్లాడుతూ ఈ సంవత్సరం రైల్వే సిబ్బందిలో ప్రతిభానైపుణ్యాలూ కనబరచిన పదిహేను గురిలోనూ శ్రీ అమిత్‌సింగ్ ఒకరని చెప్పారు. అతని ధైర్యసాహసాలనూ, బాధ్యతను నెరవేర్చడంలో అతడు చూపిన ఆసక్తి, పట్టుదలనూ ప్రశంసించారు.

వికలాంగులకు విద్యాసౌకర్యాలు

నమోనా పాఠశాల స్థాపనకు సిఫారసు

న్యూఢిల్లీ, జూన్ 23

దేశంలో వికలాంగులకు వృత్తి, విద్యా సౌకర్యాల కల్పనకు ఇటీవల బొంబాయిలో సమావేశమైన వివిధ సంస్థల ప్రతినిధులు, ఫ్రెక్కుసూచనలు చేశారు. వికలాంగులకు వృత్తి విద్యా శిక్షణ గరిపే నిమిత్తము జాతీయ సలహాసంఘంతో సంప్రదించి అనుకూలమైన తావులో ఒక నమోనా, పాఠశాలను నెలకొల్పవలసిందని ఇండియా ప్రభుత్వానికి యీ సమావేశంవారు విజ్ఞప్తి చేశారు.

సమర్థులైనవారి ఆధ్వర్యాన ఇటువంటి వారందరికీ వైద్య, విద్యా సౌకర్యాల కల్పనతో ప్రత్యేక పాఠశాలను నెలకొల్పి నిర్వహించాలని కూడా సూచించారు. ఇటువంటి పిల్లలకు మాంటిస్సోరీ పద్ధతులద్వారా ప్రత్యేక విధానాల ప్రకారం విద్య గరపాలని వికలాంగులైన విద్యార్థులకు విశ్వవిద్యాలయాలలోనూ వృత్తి సాంకేతిక పాఠశాలలలోనూ విద్యనభ్యసించడానికి ఉపకార వేతనాలు యివ్వాలని వీరు సిఫారసు చేశారు. ఇలాంటి వారందరినీ సాధ్యమైనంత వరకూ మామూలు పాఠశాలలకే పంపేటట్లు ప్రోత్సహించాలని వీరు సూచించారు. ఇలాంటి విద్యార్థులకు విద్యాశిక్షణకు తగు పాఠ్య ప్రణాళికను నిర్ణయించే నిమిత్తము నిపుణుల సంఘాన్ని నియమించాలని యీ సభవారు ఇండియా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వికలాంగులకు బ్రతుకు తెరువు కల్పించడంకోసము తీసుకోవలసిన చర్యలను గురించి పెక్కుసూచనలు చేశారు. ఇలాంటివారి సందర్భంలో వైద్య ప్రమాణాలకు కొంచెం సడలించాలనికూడా కేంద్ర రాష్ట్రప్రభుత్వాలకు వీరు విజ్ఞప్తిచేశారు పుస్తకాలు, కరపత్రాలు, సినీమాలద్వారా వికలాంగులకు పునరావాస కల్పనకుగల అవకాశాలనుగురించి ప్రజలలో విరివిగా ప్రచారం చేయాలని కూడా యీసభవారు నిశ్చయించారు.

గౌహతిలో ప్లూవ్యాధి

25 వేల మందికి సైగా

గౌహతి, జూన్ 23

గౌహతి పట్టణంలోని లక్ష జనాభాలో 25 వేల మందికి ఇన్‌ఫ్లూయెంజా వ్యాధి సోకినట్లు అనధికారవర్గాల అంచనా- ఇంతవరకు ఈ వ్యాధివల్ల నలుగురుమరణించారు.

ఎలెక్ట్రిక్ లోకోమోటివ్ ఇంజన్లు

బ్రిటన్‌వి ప్రపంచంలో అనేకచోట్ల ఉపయోగం

న్యూఢిల్లీ, జూన్ 24

ప్రపంచమంతటా ఆవిరి ఇంజన్లను మొదట ప్రవేశపెట్టినబ్రిటిష్ ఇంజన్లు, డీసెల్ ఎలెక్ట్రిక్, ఎలెక్ట్రిక్ రైలుసామగ్రిల విషయంలో కూడ అగ్రగాములుగా ఉన్నారు. 19 దేశాలలో 31 రైల్వే వ్యవస్థలకు డీసెల్ ఎలెక్ట్రిక్ లోకోమోటివ్ ఇంజన్లను, 16 దేశాలలో 53 వ్యవస్థలకు ఎలెక్ట్రికల్ సాధన సామగ్రులను సప్లయి చేసిన ఇంగ్లీషు ఎలెక్ట్రిక్ గ్రూపు అధ్యక్షుడు సర్ జార్జి నెల్సన్‌గారు పైవిధంగా వక్కాణించుతున్నారు. ఇంగ్లీషు ఎలెక్ట్రిక్ గ్రూపు, ఇండియా కొరకై నిర్మించిన 300 అశ్వశక్తుల ఎలెక్ట్రిక్ లోకోమోటివ్‌ను, తన లాంక్ షైర్ కర్మాగారంవద్ద ఇటీవల ప్రదర్శించియున్నది. ఇండియా ఇటువంటివి 12 లోకోమోటివ్‌లను తీసుకొంటున్నది. ఇదేగాక మలయా, దక్షిణాఫ్రికాలకు కూడ ఈ కంపెనీ ఇటీవల లోకోమోటివ్‌లను నిర్మించింది. దక్షిణాఫ్రికా ఇప్పుడు మరి 45 ఇంజన్లకు ఆర్డర్లిచ్చింది. ఇంగ్లీషు ఎలెక్ట్రిక్ గ్రూపు ఇప్పుడు స్పెయిన్, ఆస్ట్రేలియా, రోడీషియా, ఆస్ట్రేలియాలోని విక్టోరియా, పశ్చిమ ఆస్ట్రేలియా రాష్ట్రాలనుంచి వచ్చిన ఆర్డర్లను నిర్వర్తించుతున్నది. బ్రిటిష్ రైల్వేలకొరకై ఈ గ్రూపు నిర్మించుతున్న 40 డీసెల్ ఎలెక్ట్రిక్ లోకోమోటివ్‌లలోను మొదటి దాని నిర్మాణం ఇటీవలనే పూర్తి అయింది.

అలహాబాద్ వద్ద సివంగుల బీభత్సం

సుమారు 50 మంది పిల్లల్ని ఎత్తుకొనిపోయిన వైనం

అలహాబాద్, జూన్ 24

అలహాబాద్ జిల్లా సిరతు తాలూకాలో గత నెలలో సివంగులు సుమారు 50 మంది పిల్లల్ని ఎత్తుకొని పోయినట్లు యిక్కడికి చేరిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

దానితో తాలూకా ప్రజలు చాల భయాందోళనలతో కాలం గడుపుతున్నారు. ఆ 50 మంది పిల్లలూ ఎక్కడున్నదీ తెలియడంలేదు.

సివంగుల్ని హతమార్చడానికి జిల్లా అధికారులు తగుచర్యల్ని గైకొంటున్నారు.

శ్రీ డి. సంజీవయ్య లేబర్, సోషల్ వెల్‌ఫేర్ మంత్రి

హరిజన గ్రామాల పర్యటన

హైదరాబాద్, జూన్ 24

కార్మిక సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ డి. సంజీవయ్య ఇతర అధికారులతో సహా జూలై 1 నుండి 12 వరకూ వివిధ గ్రామములను దర్శించుటకు ప్రజల బాగోగులను స్వయముగా కనుగొనుటకు అంగీకరించిరి. ఈ సందర్భములో బస్తీ ప్రముఖులు, అధ్యక్షులు, ఇతరకార్యకర్తలు వారికి బస్తీవార్డు సంఘాల పక్షమున ఘనమైన స్వాగతము ఇవ్వవలసినదని హరిజన కార్యకర్త శ్రీ జి. బాలక్ దాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నెహ్రూ లేఖ సంతృప్తికరం కాదు

సత్యాగ్రహ విరమణ ప్రశ్నపై ఆత్మానందు వివరణ

చండిఘర్, జూన్ 24

ఆర్యసమాజ నాయకుడు స్వామి ఆత్మానంద్ నేడిక్కడ విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ లేఖ హిందీ రక్షా సమితి సత్యాగ్రహాన్ని ఉపసంహరించుకోవడానికి సరిపోదని అన్నారు ఆ లేఖలో తియ్యని మాటలు, హామీలు ఉన్నవిగాని తమ అసలు అభ్యర్థన తీర్చబడలేదని ఆయన పేర్కొన్నారు.

తమ ఉద్యమానికి రాజకీయ ప్రమేయం లేదనీ, అది పూర్తిగా మత, సాంస్కృతిక సంబంధమైనదనీ ఆయన నన్నారు.

పంజాబీ మాట్లాడే ప్రాంతాలలోని హిందువులలోని మెజారిటీ ప్రజలపిల్లలకు పంజాబ్ ప్రభుత్వ విధానం వలన హిందీ సరిగ్గా రాకుండా పోతుందని ఆయన పేర్కొన్నారు.

అమ్ముగూడ జైజవహర్ కాలని

సికింద్రాబాద్, జూన్ 24

విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ కె.వి. నర్సింగరావు, కార్మిక సాంఘిక సంక్షేమ శాఖల మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య కొందరు ఎం. పి. లు, ఎం. ఎల్. ఏ. లతో సహా నిన్న అమ్ముగూడలోని జైజవహర్ కాలనీని సందర్శించారు.

కాలనీ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. కృష్ణ, ఎం. సి. వారికి స్వాగతమిచ్చారు. కాలనీకి తగు సౌకర్యాలు కల్పించడానికి మంత్రులు వాగ్దానం చేశారు.

డాక్టర్ అంబేద్కర్ మరణ కారణాల విచారణ

కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వు

పూనా, జూన్ 23

షెడ్యూల్డు క్యాస్టుల ప్రజల నాయకుడు కేంద్రప్రభుత్వమాజీ న్యాయ మంత్రి అగు డాక్టర్ అంబేద్కర్ మరణ కారణాల విచారించుటకు భారత ప్రభుత్వం ఉత్తర్వు చేసినది.

అఖిల భారత షెడ్యూల్డ్ క్యాస్టుల ఫెడరేషన్ మహారాష్ట్ర యూనిట్ అధ్యక్షులు గాయక్వాడ్ ఎం. పి. కి కేంద్ర ప్రభుత్వ హోం మంత్రాంగ కార్యదర్శి వ్రాసిన లేఖలో డాక్టర్ అంబేద్కర్ మరణ కారణాల విచారించ వలసినదిగా ఢిల్లీ డిప్యూటీ ఇనస్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌ను కేంద్ర ప్రభుత్వం ఆదేశించినదని తెలిపారు.

డా॥ ఖాన్‌సాహెబ్ రిపబ్లికన్ పార్టీ నాయకత్వాన్ని వర్జిస్తాడా?

కరాచీ, జూన్ 22

జులై 2 వ తేదీన జరుగనున్న పశ్చిమ పాకిస్థాన్ శాసన సభా రిపబ్లికన్ పార్టీ సమావేశంలో డా॥ ఖాన్ సాహెబ్ పార్టీ నాయకత్వాన్ని వర్జిస్తారని తెలుస్తున్నది. ఈపనికే లాహోరులో సమావేశం ఏర్పాటుచేయబడుతున్నది.

చాలా మంది ప్రముఖ రిపబ్లికన్ పార్టీ నాయకులు ఎక్కువబలగాన్ని సంపాదించుకొనే నిమిత్తం తమ తమ ప్రాంతాలలో పర్యటనకు వెళ్లారు.

నేడే పర్తకుల సాధారణ సమ్మె

గుమాస్తా సంఘాధ్యక్షుని సమర్థన

సికింద్రాబాద్, జూన్ 24

సికింద్రాబాద్ గుమాస్తా సంఘాధ్యక్షుడు ఒక ప్రకటనలో బట్టల టోకు వర్తకులు ప్రారంభించిన హర్తాళ్‌కు సానుభూతి సూచకంగా జూన్ 25 వ తేదీన సమ్మె జరపాలనే ప్రతిపాదనను బలపరిచారు.

సమ్మెలో పాల్గొని ఊరేగింపులు తీసి ఆరోజున బహిరంగసభలు జరపాలని ఆయన గుమాస్తా లందరికీ విజ్ఞప్తి చేశారు.

జులై చివరివారంలో జంట నగరాలలో ప్రపంచ యువజనోత్సవాలు జరిపేందుకు సికింద్రాబాదు మాజీ మేయర్ ఎస్-ఆర్-వెంకటేశం అధ్యక్షులుగా జి-ఎం- అంజయ్య కార్యదర్శిగా ఒక సబ్‌కమిటీ ఏర్పరచబడింది.

హైదరాబాద్ పిలుపు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత నవరత్న కల్ప

కనిపెటినవారు.

హైదరాబాద్ నందు ప్రతినెల 27 వ తేదీన తాజ్‌మహాల్ హోటల్, కింగ్ కోఠిరోడ్, ఫోన్: 5591 సంప్రదింపవచ్చును.

సంప్రదించు వేళలు:

ఉ॥ 9-0 గం॥ నుండి 12-30 వరకు & సా॥ 4